

www.bharathasakthi.com

# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN

Published from Warangal, Kurnool, Vijayawada, Kadapa, Hyderabad,Guntur, Khammam



సంపుటి: 13 సంచిక:18 | వరంగల్, శనివారం, 7 జూన్ 2025 | పేజీలు: 8 | వెల: 1.00




## చినాబ్‌పై చికుబుకు.. ప్రపంచంలోనే ఎత్తైన వంతెనను ప్రారంభించిన మోదీ

శతాబ్దపు కల నేటితో సాకారమైంది. ప్రపంచంలోనే ఎత్తయిన రైల్వే ఆర్చి బ్రిడ్జి అయిన చినాబ్ ఉక్కు వంతెనను ప్రధాని మోదీ (శుక్రవారం ప్రారంభించారు. కట్‌ఢా నుంచి కశ్మీర్‌కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. అత్యంత దుర్లభమైన శివాలిక్, పీర్ పంజాల్ పర్వత శ్రేణులను కలుపుతూ కశ్మీర్ లోయకు రైలును నడపాలన్న బ్రిటీష్ కాలం నాటి ప్రణాళిక ఇప్పటికి కార్యరూపం దాల్చింది. అలాగే కట్‌ఢాలో రూ.46వేల కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. కట్‌ఢా-శ్రీనగర్ మధ్య రైలుకు ఆయన జెండా ఊపారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి)ను కూడా ప్రారంభించారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత ప్రధాని జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. ఉధంపుర్‌లోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన మోదీ.. వంతెన ప్రారంభానికి ముందు దానిని పరిశీలించారు. అలాగే జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మాట్లాడారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోదీ ప్రయాణించారు. అనంతరం మోదీ కట్‌ఢాలో బహిరంగ ర్యాలీలో పాల్గొంటారు. ఉగ్రదాడి నేపథ్యంలో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు.

చినాబ్ వంతెన ప్రత్యేకతలివీ..

రైలు మార్గం ద్వారా కశ్మీర్‌ను భారత్‌లోని మిగతా ప్రాంతాలతో అనుసంధానించేందుకు చేపట్టిన ఉధంపుర్-శ్రీనగర్-బారాముల్లా రైల్వే ప్రాజెక్టులో ఈ వంతెన భాగం. చినాబ్ నదీ గర్భం నుంచి 359 మీటర్ల ఎత్తులో దీన్ని నిర్మించారు. దీని పొడవు 1,315 మీటర్లు. ఇప్పటివరకు చైనాలోని బెయిపాన్ నదిపై ఉన్న షుబాయ్ రైల్వే వంతెన (275 మీటర్ల ఎత్తు) పేరుతో ఉన్న ప్రపంచ రికార్డును ఇది అధిగమించింది. పారిస్‌లోని ప్రఖ్యాత ఐఫిల్ టవర్‌తో పోలిస్తే దీని ఎత్తు 30 మీటర్లు ఎక్కువ కావడం విశేషం. అతివేగం, భూకంపాలు, వరదలు, బాంబు పేలుళ్లను సైతం తట్టుకునేలా అత్యాధునిక సాంకేతికతతో దీనిని నిర్మించారు. దీని ప్రారంభంతో జమ్మూ నుంచి శ్రీనగర్‌కు ప్రయాణ సమయం కూడా తగ్గుతుంది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. 1.31 కి.మీ. మేర విస్తరించిన దీని నిర్మాణానికి కేంద్రం సుమారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. అలాగే 28వేల టన్నుల ఉక్కును వినియోగించినట్లు తెలుస్తోంది. 2002లో అటల్ బిహారీ వాజ్‌పేయీ హయాంలో ఈ ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. అంటే ఇప్పుడు 23 ఏళ్ల తర్వాత ఇది పూర్తయింది.

## బీజాపూర్‌లో ఎన్‌కౌంటర్.. తెలంగాణకు చెందిన మావోయిస్టు నేత మృతి

చర్ల: చత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌జిల్లాలో నేషనల్ పార్క్ సమీపంలోని అటవీ ప్రాంతంలో శుక్రవారం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో మావోయిస్టు నేత, తెలంగాణ రాష్ట్ర కమిటీ



సభ్యుడు మైలారపు ఆదెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందారు. అతడి స్వస్థలం తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచరా. భాస్కర్‌పై రూ. 25లక్షల రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటనాస్థలిలో ఏకే-47ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, కోబ్రా బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి.

# తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం: సీఎం రేవంత్‌రెడ్డి

ఆలేరు: తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.

"యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డం పడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా?

బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్..

బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించుకోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్నారు.



పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు. పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## నా కణతపై తుపాకీ పెట్టినా నిజమే చెప్తా.. కాళేశ్వరం సమాచారమంతా వాళ్లిద్దరి వద్దే: ఈటల

%హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఎదుట భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విచారణ ముగిసింది. భారాస హయాంలో ఆర్థిక మంత్రిగా ఈటల పనిచేసిన నేపథ్యంలో ఆయన్ను కమిషన్



విచారించింది. అనంతరం ఈటల మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు సమాచారమంతా కేసీఆర్ హరీశ్‌రావు (వద్దే ఉందన్నారు. ఇందులో ఆర్థిక శాఖ పాత్ర పెద్దగా లేదని చెప్పారు. ఆ శాఖకు అన్ని విషయాలూ తెలియవని పేర్కొన్నారు. "కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్రేమీ లేదు. ప్రాజెక్టు రీ డిజైనింగ్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని కేసీఆర్ ఏర్పాటు చేశారు. దీనికి అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు ఛైర్మన్‌గా ఉన్నారు. నీటి లభ్యత అంశాన్ని దృష్టిలో పెట్టుకొని మేడిగడ్డ వద్ద ఆనకట్ట నిర్మాణం చేపట్టారు.

ఆనకట్టల నిర్మాణం సాంకేతిక నిపుణులకు సంబంధించిన అంశం. ఆ నిర్మాణంపై రాజకీయ నాయకులకు ఏం తెలియదు. రూ.63 వేల కోట్లతో మొదట కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రతిపాదన చేశారు. తర్వాత అనేక కారణాలతో ప్రాజెక్టు వ్యయం రూ.82 వేల కోట్లకు పెరిగింది. ఇవాళ కమిషన్ ఆర్థికపరమైన అంశాలపై ప్రశ్నలు అడిగింది. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలపై ఆర్థిక శాఖ ప్రమేయం ఉందా అని అడిగారు. దీనిపై ఆర్థిక శాఖకు ఏమాత్రం సంబంధం లేదు. ఇది పూర్తిగా ఇరిగేషన్ శాఖకు సంబంధించినది.

నా కణతపై తుపాకీ పెట్టినా సరే.. నిజమే మాట్లాడతా. తప్పుఒప్పులు ఎవరివో తెలంగాణ ప్రజలు తేలుస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రిపోర్టులు బయటపెట్టాలి. కాళేశ్వరం అంశాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దు. ప్రాజెక్టు నష్టాలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి.. కఠినంగా శిక్షించాలి. ఈ ప్రాజెక్టు తన మానస పుత్రిక అని కేసీఆర్ వందల సార్లు చెప్పారు. ఏ పార్టీలో ఉన్నా, ఏ పదవిలో ఉన్నా నైతిక విలువలు పాటించా" అని ఈటల రాజేందర్ అన్నారు.

కమిషన్ ఎదుట ఈటల తెలిపిన అంశాలివే..!

క్యాబినెట్ నిర్ణయం మేరకే ఆనకట్టల నిర్మాణం జరిగిందని ఆయన కాళేశ్వరం కమిషన్‌కు ఈటల చెప్పినట్లు సమాచారం. సాంకేతిక కమిటీ, క్యాబినెట్ కమిటీ సిఫార్సు మేరకు క్యాబినెట్ నిర్ణయం జరిగిందని చెప్పారు. సీడబ్ల్యూసీ, మహారాష్ట్ర అభ్యంతరాల దృష్ట్యా ప్రాజెక్టు లొకేషన్‌ను తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చినట్లు చెప్పారు. నిధుల కొరత దృష్ట్యా కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక, తాగునీటి వినియోగంపై డబ్బు వసూలు చేయాలని డీపీఆర్‌లో ఉందని చెప్పారు. బ్యారేజీల నిర్మాణంలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందా అని ఈటలను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణ అంశాలన్నీ నీటిపారుదల శాఖ కిందకే వస్తాయని ఈటల బదులిచ్చారు.



## హైదరాబాద్‌లో నాలాలపై 4 నెలలపాటు స్పెషల్ డ్రైవ్: హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్: నగరంలోని నాలాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వచ్చే 4 నెలల పాటు ఈ అంశంపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. వరదనీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక అధ్యయనం చేయనున్నట్లు తెలిపారు. నాలా, నీటి వనరుల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నాలాలపై అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవనాలను తొలగిస్తామని.. పేదల నిర్మాణాల అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రసూల్‌పురా నాలాపై అక్రమ నిర్మాణాలను కూల్చివేశామని రంగనాథ్ తెలిపారు.

## నెలకు 2 క్యాబినెట్ భేటీలు.. తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. 15 రోజులకోసారి భేటీ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ( ఆదేశించారు. విధాన నిర్ణయాల్లో జాప్యాన్ని నివారించేందుకు ఈమేరకు చర్యలు తీసుకున్నారు. ప్రతి నెల మొదటి, మూడో శనివారం క్యాబినెట్ భేటీ జరగనుంది. (




## ఈ ఏడాది ఖైరతాబాద్‌లో శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతి.. ఘనంగా తొలిపూజ

%హైదరాబాద్: ఖైరతాబాద్ మహాగణపతి ఈ ఏడాది శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఖైరతాబాద్‌లో జరిగే మహాగణపతి 71వ వేడుకలకు శుక్రవారం నిర్జల ఏకాదశి సందర్భంగా కర్ర పూజ (తొలిపూజ) జరిగింది. ఈ సందర్భంగా ఈ ఏడాది రూపుదిద్దుకోనున్న విగ్రహ నమూనా చిత్రాన్ని విడుదల చేశారు. ఈసారి 69 అడుగుల మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే, గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దానం నాగేందర్, రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేబుల్ బ్రిడ్జ్‌పై కారులో మంటలు..

మాదాపూర్‌లోని కేబుల్ బ్రిడ్జిపై ఓ కారు దగ్ధమైంది. తీగల వంతెనపై ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది కారులో మంటలను అదుపు చేశారు.



ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ వార్త చదివారా: ట్రావెల్ బ్యాగులో మృతదేహం.. గంటల వ్యవధిలో వీడిన మిస్టరీ

భారత శక్తి
VOICE OF INDIAN

## మితిమీరిన ఉత్సాహం తగ్గాలి

తొక్కిసలాటతో తప్పెవరిది? జనం ఇంతగా ఎగబడుతున్నారేంటి? చదరపు మీటరుకు ఏడుగురు కన్నా ఎక్కువ మంది ఉంటే పరిస్థితి ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. పుష్ప 2 రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఒక మహిళ మృతి చెందగా... ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ కోలుకోలేదు. ఇక వైకుంఠ ఏకాదశి రోజున తిరుపతిలో తొక్కిసలాట జరిగి టీటీడీ చరిత్రలోనే అతి భారీ ప్రాణ నష్టం సంభవించింది. ఆరుగురు ఏకంగా వైకుంఠం చేరుకున్నారు. ఇక మహా కుంభమేళాలో కూడా సరిగ్గా ఇలాంటి తొక్కిసలాటల్లోనే పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. ఇప్పుడు చూస్తే ఆర్సీబీ గెలిచిందన్న సంతోషంలో బెంగళూరు చిన్నసామి స్టేడియంలో విజయోత్సవాలకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది వరకూ గాయ పడ్డారు. ఈ ఏడాది ఐపీఎల్ విన్నర్లకు ప్రభుత్వం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇది కేవలం 30 నలభై వేల మంది మాత్రమే పట్టేంత చిన్న స్టేడియం. లక్షలాది మంది రావడంతో అంతా రసాబాస అయిపోయింది. చిన్నబిడ్డ నలిగిపోవడంతో పాటు ఒకరికి కత్తిపోట్లంటే పరిస్థితేంటో ఊహించుకోవచ్చు. ఇప్పుడున్న రోజుల్లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరం. ఎందుకంటే ఇప్పుడు అంతగా ఎగబడాల్సిన అవసరమే లేదు. నిజానికి ఐపీఎల్ అన్నది చాలా చాలా చిన్న విషయం. ఎందుకంటే అది ఏం పెద్ద ట్రోఫీ కాదు. కాకుంటే ఇక్కడ కన్నడ జనం ఎన్నో ఎదురు చూపుల తర్వాత వచ్చిన కప్పు కావడం.. కోహ్లీ ఫ్యాన్స్ కి ఇదొక పండగ రోజే కాదనడం లేదు. కానీ ఇలాంటి ప్రాతాలకు వెళ్లడంలో ప్రజలదే తప్పనుకోవాలి. గతంలో తమ అభిమాన నాయకుడ్ని కావచ్చు, క్రికెటర్ని కావచ్చు దగ్గర్నుంచి చూసే ఛాన్స్ ఉండక పోయేది. అదే ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు వచ్చేశాయ్. ఇంట్లో కూడా పెద్ద ఎత్తున బుల్లి తెరలు పెట్టుకుని. డైరెక్ట్ లైవ్ ఎక్స్ పీరియన్స్ ట్రై చేయొచ్చు. పుష్ప 2 విషయమే తీసుకుంటే ఇప్పుడున్న పైరసీ ఓటీటీ మానియాలో అంతగా సినిమా చూడ్డానికి ఎగబడ్డమేంటి? అది కూడా ప్రీమియర్ షో చూడ్డానికి పోటీపడ్డం ముమ్మాటికీ తప్పే. ఇందులో ఆ కుటుంబం తప్పే ఎక్కువ అని భావించాల్సి ఉంటుంది. ఇక తిరుమలలో ఇదే వైకుంఠ ద్వారా దర్శనానికి పది రోజుల పాటు అవకాశముంటుంది. ఎప్పుడైనా వెళ్లొచ్చు. కానీ జనం ఎగబడ్డంతో అక్కడా పరిస్థితి అదుపుతప్పింది. ఇప్పుడు టీటీడీ ఎన్నేసి లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చినా.. పోయిన వారి ప్రాణాలు తిరిగొస్తాయా? అయిన వారిని పోగొట్టుకున్న కుటుంబాల వెత తీరుతుందా? ఇక కుంభమేళా పరిస్థితి కూడా అంతే.. అదే పనిగా పర్వదినాలపుడు వెళ్లడం సరి కాదు. కానీ జనం ఎగబడి భారీ ఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో.. ఢిల్లీ రైల్వే స్టేషన్లో కూడా తోపులాట జరిగి జనం మృతి చెందారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. అంత పిచ్చి చాదస్తమేంటి? మహా కుంభమేళాకు వెళ్లని వాళ్లు బతికి ఉంటే వెళ్లిన వాళ్లు చనిపోవడాన్ని ఏమని అర్థం చేసుకోవాలి???ఇప్పుడు చూస్తే చిన్నస్వామి స్టేడియం విషయం. అంతగా ఎగబడ్డంలో పబ్లిక్ దే తప్పుగా భావించాలి. ఇప్పటి రోజుల్లో పది మంది గుమిగూడే చోటకు వెళ్లడంలో వారి వారిదే తప్పు అవుతుంది. అంతగా ఎగబడాల్సిన అవసరం ఏముంది? ఇప్పుడా 11 మంది మృతుల్లో ఎందరు తల్లిదండ్రుల ఆశాజ్యోతులైన కుర్రాళ్లుంటారు? వారిని కోల్పోయిన ఆ పేరెంట్స్ కడుపుకోత ఎంతిచ్చి రుణం తీర్చుకోగలం. ఇలాంటి మానసిక స్థితి పూర్తిగా తప్పు. ఇదే కోహ్లీ తనను చూడ్డానికి జనం రావాలనుకుంటాడు, కానీ ఇలా ఎవర్నో చూడ్డానికి ఎగబడడు. కోహ్లీని చూస్తే ఏమొస్తుంది? తన కోసం జనం చచ్చేంతగా ఎగబడ్డాడని అతడనుకోవడం మినహా మరేదైనా లాభం ఉంటుందా? అతడి సంగతి అలా ఉంచితే ఇపుడా తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల కడుపుకోత తీర్చేవారెవరు? ఈ దిశగా వీరంతా ఎందుకు ఆలోచించడం లేదు!!!ఒక్కోసారి క్రౌడ్ ఎగబడితే అక్కడున్న పోలీస్ సపోర్ట్ కూడా సరిపోదు. ఇక్కడే కాదు ఎక్కడైనా సరే పోలీసు సిబ్బంది ఎంత మంది జనం ఉన్నారో అంత మందికి సరిపడా ఉండరు. ఇలా ఎగబడితే వాళ్లు కూడా చేతులెత్తేయడం ఖాయం. ఏదైనా ఒక కార్యక్రమానికి ప్రజలు ఎంత మంది హాజరవుతారన్న అంచనా లేకపోవడం, దానికి తగ్గట్టు నిర్వాహకులు లేదా అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం ఈ తొక్కిసలాట మరణాలకు కారణం అవుతున్నాయి. అంచనాకు మించి జనాలు వస్తే వారు రావడానికి, వెళ్లడానికి తగిన ద్వారాలు ఏర్పాటు చేయలేకపోవడం, క్యూ పద్ధతిని అమలు చేయడంలో విఫలం కావడం, పోలీసుల నియంత్రణా లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏదైనా ఒక ఉత్సవం లేదా సభ జరిగినప్పుడు టపాసులు పేలడం దగ్గర నుంచి ఏదైనా పెద్ద శబ్దాలు వస్తే అక్కడ గుమికూడిన ప్రజల్లో భయాందోళనలు కలుగుతుంటాయి. అదే సమయంలో ఏదైనా వదంతి వ్యాప్తి చెందితే ప్రజలు ఒక్కసారిగా భయంతో పరుగులు తీయడం జరుగుతుంది. అలాంటి అవాంఛనీయ కదలికలు తొక్కిసలాటకు కారణమవుతున్నాయి. చాలా సందర్భాల్లో ఈ వదంతుల కారణంగా భయపడి పరుగులు తీయడం ద్వారా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నమోదు అవుతున్నాయి. ఏదైనా సభకు లేదా ఉత్సవాలు, జాతరలకు లక్షలాదిగా తరలి వచ్చే ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో నిర్వాహకులు తప్పులు చేస్తుంటారు. బలహీనమైన బారికేడ్లు ఏర్పాటు చేయడం, సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించకపోవడం, నాణ్యత లేని తాత్కాలిక నిర్మాణాలు చేయడం వల్ల అవి కూలడం వంటి ఘటనల వల్ల కూడా తొక్కిసలాటలు జరుగుతున్నాయి. నిజానికి బెంగళూరు పోలీసులు చాలా చాలా స్ట్రిక్ట్. స్పీడ్ లిమిట్ పెరిగితే వేగంగా దూసుకెళ్తున్న బండ్ల మీద లాఠీలు విసురుతారు. అలాంటి పోలీసుల వల్ల కూడా ఈ తొక్కిసలాట కంట్రోల్ కాలేదంటే పరిస్థితి ఊహించుకోవచ్చు.

# ఏడాదిలో పూలెన్ని... రాళ్లెన్ని...

విజయవాడ, జూన్ 6, (

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సరిగ్గా ఏడాది అయింది న కనీ వినీ ఎరుగని మెజారిటీతో కూటమి అధికారం లోకి వచ్చింది. మొదటినుంచి చంద్రబాబు తీరు తెలిసిన వాళ్ళకి ఈసారి ఆయనలో ఒక డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ కనిపిస్తుంది. ఆయన తన మొఖంలోని ఫీలింగ్స్ కనిపించకుండా రాజకీయాల్లో చాలా జాగ్రత్తగా ఉండేవారు. కానీ ఈసారి ఆయన వీలైనంత ఎక్కువగా నవ్వుతున్నారు. ఏమాత్రం అవకాశం దొరికినా సామాన్యులతో కలిసి పోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది ప్రధానంగా ఆయనలో కనిపిస్తున్న మార్పు. తను బయటికి వస్తుంటే వీలైనంత తక్కువగా ఆర్భాటం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. ప్రజలకు ట్రాఫిక్ పరంగా ఇబ్బందులు తనవల్ల కలగకూడదనే తాపత్రయం అడుగడుగునా కనిపిస్తుంది. అందుకే ఈసారి మహానాడు కూడా కడప నగరంలో జరిపినా వేదికను ట్రాఫిక్ కి ఏ మాత్రం ఇబ్బంది కలగకుండా ఊరికి 7 కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. ఈ విషయంలో చంద్రబాబుకి ప్రజల నుంచి మంచి మార్కులు పడుతున్నాయి. టిడిపి రాజకీయ మొత్తం ప్రస్తుతం లోకేష్ చుట్టూనే నడుస్తుంది. ప్రభుత్వ పరంగానూ చిన్న బాస్ మాటే శిరధార్యం గా మారింది. అటు పార్టీ పైనా ఇటు పవర్ లోనూ లోకేష్ మరియు ఆయన టీం పూర్తిస్థాయిలో పట్టు బిగించింది. చంద్రబాబు సైతం భవిష్యత్తు నాయకుడిగా లోకేష్ ను ప్రమోట్ చేస్తున్నారు. ఢిల్లీలోని బిజెపి నాయకత్వం దాన్ని గుర్తించింది. లోకేష్ మంగళగిరిలో జరుపుతున్న ప్రజా దర్బార్ సక్సెస్ సాధించటంతో ఆయన జిల్లాల పర్యటనలోనూ దాని కంటిన్యూ చేస్తున్నారు. 2014 -19 మధ్య లోకేష్ ను ప్రధానంగా పారిశ్రామిక వర్గాలే కలుస్తూ ఉండేవి. ఈసారి సామాన్య ప్రజల్ని కలవడానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రత్యర్థులు కూడా చంద్రబాబు కంటే ఎక్కువగా లోకేష్ ను టార్గెట్ చేస్తున్నారంటే లోకేష్ పవర్ సెంటర్ గా ఏ స్థాయిలో ఉన్నారో అర్థమవుతుంది. అలాగే స్టూడెంట్స్ తో వీలైనంత ఎక్కువగా ఆయన మమేకం అవడానికి చూస్తున్నారు. విద్యా వ్యవస్థలో వీలైనంత మార్పులు తేవడానికి ఆయన గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా తన ప్రాధాన్యత చూపిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి చేయడం వంటివి, అటవీ శాఖలో కుంకీ ఏనుగుల ను ప్రత్యేకంగా రప్పించడం వంటి కార్యక్రమాలతో మంచి పేరే తెచ్చుకుంటున్నారు. అయితే పొలిటికల్ గా మాత్రం ఆయన ఈ ఏడాదిలో తన స్టాండ్ మార్చుకున్నారు. పూర్తిస్థాయిలో సనాతన ధర్మం ఏజెండా గా కష్టపడుతున్నారు. ముఖ్యంగా తమిళనాడు రాజకీయాల్లోనూ తన ప్రభావం చూపించడానికి కొన్ని ప్రయత్నాలు చేశారు. మరో 15 ఏళ్లు కూటములోనే కొనసాగుతామని ఆయన స్పష్టత ఇచ్చేయడంతో ఆయన ఓకే అంటే జనసేనలో చేరడానికి చాలామంది రెడీగా ఉన్నారు. కానీ విషయంలో జనసేన ఆచితూచి వ్యవహరిస్తుంది. కేంద్రంలో కూటమి కీలకం గా మారడంతో అమరావతికి తగినన్ని ఫండ్స్ బానే తెచ్చుకుంటున్నారు. గత ఐదేళ్లు పాడుబడిన అడవిలా మారిన అమరావతి కి కొత్త కళ వచ్చింది. అమరావతి పనులను ఏజెన్సీలకు టెండర్లు ఇచ్చేంతవరకకూ ఏడాదిలో పనులు జరిగాయి. జరగాల్సింది చాలానే ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఐదేళ్లలో పోలవరం పూర్తి చేయాలని కష్టపడుతుంది కూటమి ప్రభుత్వం. ప్రజలు కూడా ఒక విధంగా చెప్పాలంటే కూటమి కి డెడ్లైన్ విధించినట్టే. దాంట్లో ఒక ఏడాది పూర్తయిపోవడంతో ఇంక నాలుగేళ్లు మాత్రమే సమయం మిగిలి ఉంది. పోలవరం పూర్తి చేయడంతో పాటుగా బనక చర్ల తో అనుసంధానం చేయాలని కొత్త ప్రాజెక్ట్ ని చంద్రబాబు అనౌన్స్ చేశారు. అది పూర్తయితే రాయలసీమ కూడా సస్య శ్యామలం అయినట్టే గత వైసిపి ప్రభుత్వం దెబ్బ తినడానికి అతిపెద్ద కారణం రోడ్లు. ఆ పరిస్థితి అర్థం చేసుకున్న కూటమి అధికారం లోకి వచ్చీ రాగానే రోడ్లపై పడ్డారు. ప్రస్తుతం ఏపీలో రోడ్లు ఓ దారి కయితే వచ్చాయి.

ఈ ఒక్క యాడదలోనే ఏపీకి 9 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను తెచ్చే ప్రయత్నం చేసామన్నారు కూటమి మంత్రి టీజీ భరత్. అలాగే అమరావతిలో క్వాంటం వ్యాలి ప్రాజక్ట్ ను భవిష్యత్తు గేమ్ చేంజర్ గా చెబుతున్నారు సీయం చంద్రబాబు. అలాగే అమరావతి వైజాగ్ మెట్రో లకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలను త్వరలోనే అమలులో పెట్టి ప్రయత్నం చేస్తున్నారు. గత ఐదేళ్లు ప్రజలకు లేని స్వేచ్ఛను మేము ఇచ్చాము అంటున్నారు కూటమి నేతలు. స్వయంగా సీఎం చంద్రబాబు సహా ప్రభుత్వంలో ఉన్న నేతలందరూ ఇదే మాట చెబుతూ వస్తారు చెబుతూ వస్తున్నారు. ప్రజలపై వేధింపులు తమ పాలన తో తగ్గించామని క్లెయిమ్ చేసుకుంటున్నారు. ఓమేర గ్రామీణ ప్రజల్లో కూడా ఈ భావం ఉంది. ఇక ఈ ఏడాది పాదంలో కుటుంబ ప్రభుత్వం పై వెలుపడుతున్న విమర్శలు కూడా చాలానే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో అభివృద్ధి కంటే తమను హింసించిన వైసీపీ నేతలు పైనే రివెంజ్ తీసుకునే పనిలో పడ్డారని విమర్శలు ప్రతిపక్ష పార్టీల నుంచి వినిపిస్తున్నాయి. ముఖ్యంగా రెడ్ బుక్కు రాజ్యాంగం అంటూ వారు చేస్తున్న ప్రచారం కొంతమేర ప్రభావం చూపుతోంది. అయితే ప్రజలు దీనిపై అంత పెద్దగా ఆసక్తి చూపడం లేదు. వారి దృష్టి అంతా డెవలప్మెంట్ మీదే ఉంది. వాలంటీర్ల వ్యవస్థను తొలగించిన తర్వాత దాన్ని డీల్ చేసిన విధానం సరిగా లేదనే. అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఎన్నికల సమయంలో వాలంటీర్ల విధానాన్ని కొనసాగిస్తామని చెప్పినా పవర్ లోకి వచ్చాక మాత్రం మంగళం పాడేసారు. తిరుపతిలో ఆవు నెయ్యి కల్తీ జరిగినట్టు కూటమి చేసిన ప్రహసనం పెద్దగా వర్కౌట్ కాలేదు. మరోవైపు రాజకీయంగా ఎలాంటి అవకాశం వచ్చినా దాన్ని బిజెపి తీసుకుపోవడం టిడిపి నేతలకు పార్టీ పరంగా అసహనం కలిగిస్తుంది. అలాగని ఏపీకి బిజెపి నుంచి ఇబ్బడి ముబ్బడి గా సహాయమూ లభించడం లేదన్న అభిప్రాయం చాలా మందిలో ఉంది. అలాగే కరెంటు బిల్లులు పెరిగిపోవడం ఆ నెపాన్ని గత వైసిపి పై వేయడం కూటమికి ఇబ్బంది కలిగించే అంశమే. అలాగే గంజాయి నేరాలు కూటమి పాలన లో కూడా తగ్గలేదనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. సూపర్ సిక్స్ అమలులో జరుగుతున్న జాప్యం కూడా కూటమి నేతలను ఇబ్బంది పాలు చేస్తోంది. ముఖ్యంగా తల్లికి వందనం, మహిళలకు ఫ్రీ బస్సు పథకాల అమలు కోసం జనం ఎదురుచూస్తున్నారు. ప్రతిపక్ష వైసిపి చేస్తున్న అతిపెద్ద తప్పు అసెంబ్లీకి వెళ్లకపోవడం అనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. మొత్తం రాష్ట్ర ప్రజల దృష్టిలో ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశాన్ని చేజేతులా వదులుకుంటుంది వైసిపి చాలామంది భావిస్తున్నారు. అలాగే ప్రభుత్వ విధానాల లోని తప్పిదాలను సమర్థవంతంగా తిప్పుకొట్టడంలో ఎక్కడో లోపం జరుగుతుంది అని విపక్ష పార్టీ కార్యకర్తలే అభిప్రాయపడుతున్న పరిస్థితి ఉంది. ప్రతిపక్ష నేత జగన్ మోహన్ రెడ్డి ఎక్కువగానే బెంగళూరులో ఉంటున్నారు అన్న ప్రచారాన్ని కూటమి ప్రజల్లో బాగా ప్రచారం చేసింది. ఆయన అందుబాటులో ఉండరనే అభిప్రాయమే ఎక్కువ మందిలో ఉంది. నిజానికి రాజకీయాల్లో ఈ పరిస్థితి రివర్స్లో ఉండాలి. ఇలా ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న కొన్ని తప్పిదాలు కూటమికి కలసివస్తున్నాయి.

# రేషన్ వద్దంటే నిత్యావసరాలు

ఏలూరు, జూన్ 6 (

రేషన్ సరకులు పక్కదారి పట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే రేషన్ షాపుల్లోనే నేరుగా రేషన్ ఇస్తోంది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ బియ్యం వద్దు అన్న వాళ్లకు నిత్యవసర సరకులు ఇచ్చేందుకు సిద్ధమైంది. ఇలా చేయడం వల్ల బియ్యం పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయం తెలిసిందే. ఎన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నా చట్టాల్లోని లోపాలని వినియోగించుకొని కేటుగాళ్లు తప్పించుకుంటున్నారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయడం వల్ల ఇలాంటి దందా విపరీతంగా పెరిగిపోయిందని ప్రభుత్వం షాపుల ద్వారా పంపిణీ చేపట్టింది. కానీ ఇలా పంపిణీ చేపట్టిన తొలి రోజే భారీ సంఖ్య రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. రేషన్ బియ్యం మాఫీ వెనుకాల ఉన్న వారి ఎత్తులు ఒక రకంగా ఉంటే... రేషన్ బియ్యం అవసరం లేని వాళ్లు వాటిని అమ్ముతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ మధ్య వివిధ ప్రాంతాల్లో తిరిగి ప్రజలతో మాట్లాడిన శాసనసభా కమిటీ కీలక సూచనలు చేసింది. ఆరోగ్యశ్రీ తోపాటు ఇతర ప్రభుత్వ పథకాల కోసం కొందరు రేషన్ కార్డు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి వారికి రేషన్ అవసరం లేదని అందుకే వారు ఆ రేషన్ తీసుకొని అమ్మేయడమో లేదా రేషన్ డీలర్‌కు వదిలేయడంతో వాళ్లు అమ్ముకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు కేవలం ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యశ్రీ కోసమే రేషన్ కార్డు తీసుకుంటున్న వారికి వేరే కార్డు ఇస్తే సరిపోతుందన్నారు. ఆరోగ్య శ్రీకు వేరుగా కార్డు ఇస్తే వాళ్లకు రేషన్ కార్డు కట్ చేయవచ్చని తెలిపారు. ఫలితంగా రేషన్ పక్కదారి పట్టే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. వారి సూచనలు పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం నేరుగా రేషన్ కార్డు కట్ చేస్తే వ్యతిరేకత వస్తుందని ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తోంది. అలాంటి వారందరి నుంచి ముందే సమాచారం సేకరించి వారికి నిత్యవసర సరకులు ఇవ్వబోతున్నారు. బియ్యంం వద్దంటే వారికి కందిపప్పు, నూనెతోపాటు ఇతర సరకులు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడినప్పటికీ అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని అంటున్నారు. నలుగురు ఉండే కుటుంబంపై ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చు పెడుతుంది. అదే ఖర్చు నిత్యవసరాలు ఇవ్వగలిగితే వారికి కూడా మేలు జరుగుతుందని అంచనా వేస్తోంది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు అభిప్రాయసేకరణ చేసిన తర్వాత ఇంప్లిమెంట్ చేయనున్నారు. భవిష్యత్‌లో సన్నబియ్యం కూడా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉన్నట్టుంది. అప్పుడు మాఫియా మరింత రెచ్చిపోతుందని ఇప్పటి నుంచే దాన్ని కట్టడి చేయాలనే ఆలోచన ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక్కడ రేషన్ బియ్యాన్ని బ్లాక్‌లో కొంటున్న వాళ్లంతా వాటిని పాలీష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసుకున్నారు.

================

# జగన్ కు జైలు తప్పదా

విజయవాడ, జూన్ 6

ఏపీలో విచిత్ర రాజకీయాలు నడుస్తున్నాయి. గతంలో తమిళనాడు మాదిరిగా ప్రతీకార రాజకీయాలకు చిరునామాగా ఏపీ మారుతోంది. తమిళనాడులో స్టాలిన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కొంత పరిస్థితి మారింది. అక్కడ ప్రభుత్వం మారిన ప్రతిసారి రాజకీయ ప్రత్యర్థులను వేధించడం పరిపాటిగా ఉండేది. దానికి బ్రేక్ వేశారు సీఎం స్టాలిన్. అయితే దురదృష్టవశాత్తు ఏపీలో మాత్రం ఆ పరిస్థితి ఎక్కువవుతోంది. అక్రమాస్తుల కేసుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. నెలలపాటు జైల్లో ఉండి పోయారు. అయితే తన అరెస్ట్ కు చంద్రబాబు కారణమని భావించిన జగన్మోహన్ రెడ్డి.. అదే చంద్రబాబును అక్రమాస్తుల కేసుల్లో అరెస్టు చేయించారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉంచగలిగారు. అయితే మొన్నటి ఎన్నికల్లో అదే ప్రభావం చూపించింది. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేయాలన్న డిమాండ్ అధికార పార్టీ నుంచి వినిపిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో మద్యం కుంభకోణం తో పాటు ఇతర కేసుల్లో వైసీపీ నేతలు అరెస్ట్ అయ్యారు. కొందరు బెయిల్ పై బయటకు కూడా వచ్చారు. అయితే మద్యం కుంభకోణంలో తదుపరి అరెస్ట్ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం సాగుతోంది. ఇప్పటికే ఈ కేసుల్లో కీలక నేతలు, అప్పటి సీఎం ఓ అధికారులు అరెస్ట్ అయ్యారు. తదుపరి అరెస్టు జగన్మోహన్ రెడ్డి దేనని ప్రచారం జోరుగా సాగుతోంది. సరిగ్గా ఇటువంటి సమయంలో ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ విషయంలో భిన్న కామెంట్స్ వ్యక్తం చేశారు. జగన్ అరెస్టు వీలు కాదని అర్థం వచ్చేలా మాట్లాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో క్యాబినెట్ భేటీ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పలు అంశాలను చర్చించి ఆమోదం పొందారు. మరోవైపు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై చర్చించారు. ఈ క్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ విషయాన్ని ప్రస్తావించారు. జగన్ అరెస్ట్ కోసం అంతా ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. అయితే దీనిపై సీఎం చంద్రబాబు ఘాటుగా స్పందించారు. తనను అరెస్టు చేసినందున.. జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేద్దామంటే ఎలా అని ప్రశ్నించారు. సరైన ఆధారాలు, రుజువులు లేకుండా అరెస్ట్ జరగదని అర్థం వచ్చేలా మాట్లాడారు. నిందితులు, నేరచరితు ల తో రాజకీయంగా పోరాటం చేయాల్సి రావడం దురదృష్టకరమన్నారు. మంత్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని.. ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తేల్చి చెప్పారు. తద్వారా ప్రతీకార రాజకీయాలు లేవని సంకేతాలు ఇచ్చారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అరెస్టు కావాలని సగటు టిడిపి శ్రేణులు కోరుకుంటున్నాయి. ఇదే విషయంపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. చట్టం తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతుందని.. ఈ విషయంలో తొందరపాటు వద్దని అర్థం వచ్చేలా చంద్రబాబు మాట్లాడారు. అదే సమయంలో ప్రతీకార రాజకీయాలు ఉండవని సంకేతాలు ఇవ్వగలిగారు. మొత్తానికి అయితే జగన్ అరెస్ట్ ఉండదని అర్థం వచ్చేలా చంద్రబాబు మాట్లాడడం విశేషం. దీనిపై టిడిపి శ్రేణుల్లో భిన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# హరివీరముల్లు పై రాజకీయ నీడ

విజయవాడ, జూన్ 6,

చాలా కాలం తరువాత రాబోతున్న పవన్ కల్యాణ్ హరిహర వీరమల్లు గురించి ఫ్యాన్స్, సినీ లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. సినిమా విడుదలకు ముందు టాలీవుడ్‌లో మొదలైన వివాదం చినికి చినికి గాలివానలా మారింది. దీనికి తోడు రాజకీయం సెగలు కక్కుతోంది. మరోవైపు హరిహర వీరమల్లు కోసం నిర్మాత నుంచి తీసుకున్న 11 కోట్ల రూపాయల అడ్వాన్స్‌ను పవన్ వెనక్కి ఇచ్చేశారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేసే క్రమంలో హరిహర వీరమల్లు సినిమాను టార్గెట్ చేస్తున్నారు వైసీపీ నేతలు. కొద్దిరోజుల క్రితం సినీ ఇండస్ట్రీలో చెలరేగిన వివాదాన్ని కూడా పవన్‌పై విమర్శలు చేసేందుకు వాడుకుంటున్నారు. సినిమా వాళ్లను జైల్లో వేస్తామని పవన్ బెదిరిస్తున్నారని.. ఇవి దివాళా రాజకీయాలు కావా అని మాజీమంత్రి పేర్ని నాని విమర్శించారు. పవన్ కళ్యాణ్ తన చెప్పుచేతల్లో ఉన్న మంత్రితో బెదిరింపులకు దిగుతున్నారని.. ఫ్లాప్ సినిమా కోసం ఇంత చేయాలా అంటూ విమర్శించారు. పవన్ కళ్యాణ్ తనకు ఓటేసిన ప్రజలను పట్టించుకోకుండా తన సినిమాల గురించి ఆలోచిస్తున్నారని ఆరోపించారు మరో మాజీమంత్రి అంబటి రాంబాబు. హరిహరవీర మల్లు సినిమా ఐదేళ్లకు పైగా తీశారని.. అది నిర్మాతకు కనకవర్షం కురిపించాలంటూ సెటైర్లు వేశారు. మరోవైపు హరిహర వీరమల్లు చిత్రం ప్రీరిలీజ్ వేడుక వాయిదాపడింది. ఈ నెల 8న తిరుపతి ఎస్వీయూ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమం జరగాల్సి ఉండగా అనివార్య కారణాలతో ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని సినిమా యూనిట్ ప్రకటించిందిఇదిలా ఉంటే హరిహర వీరమల్లు కోసం తీసుకున్న పారితోషికాన్ని తిరిగి ఇచ్చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. 2020లో అధికారికంగా ఈ సినిమా మొదలు కాగా, సుదీర్ఘ కాలం సెట్స్‌పైనే ఉండిపోయింది. పవన్‌కల్యాణ్ రాజకీయంగా బిజీ కావడంతో సినిమా మరింత ఆలస్యమవుతూ వచ్చింది. ఇన్నేళ్ల పాటు సినిమా సెట్స్‌పైనే ఉండటంతో నిర్మాత ఏఎం రత్నంపై ఆర్థికంగా అదనపు భారం పడింది. ఈ విషయాలను తెలుసుకున్న పవన్‌కల్యాణ్ తాను అడ్వాన్స్‌గా తీసుకున్న పారితోషికం మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారు.

# పాట్నీ నాలా దగ్గర కూల్చివేతలు

సికింద్రాబాద్

శుక్రవారం ఉదయమే ప్యాట్నీ నాలా వద్దకు చేరుకున్న హైడ్రా అధికారులు నాలాను ఆనుకొని ఆక్రమణలను తొలగించారు. గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని సందర్శించారు. బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తో కలసి ప్యాట్నీ నాలా ను ఆనుకొని ఉన్న కట్టడాలను పరిశీలించారు. తరువాత శుక్రవారం కూల్చివేతలు ప్రారంభించారు. హైడ్రా సిబ్బంది జేసీబీల తో అక్రమ నిర్మాణాలను తొలగించారు. వర్షాకాలంలో వరద వెళ్లేందుకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అక్రమ కట్టడాల కూల్చివేతాలని అధికారులు తెలిపారు.

# రద్దీగా రేషన్ షాపులు

మహబూబ్ నగర్, జూన్ 6

సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద పేద ప్రజలు బారులు తీరారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యాన్ని ఒకేసారి విడుదల చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా సన్నబియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేసింది.కేంద్ర ప్రభుత్వం ఒక్కో యూనిట్ కు ఐదు కిలోల చొప్పున, మూడు నెలలకు 15 కిలోలు కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా నెలకు ఒక్కో యూనిట్ కు ఒక కిలో చొప్పున కలిపి ఈనెల ఒకటి నుండి లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సన్న బియ్యం ఇస్తుండడంతో మూడు నెలల రేషన్ కోటా బియ్యం కోసం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద పేదలు బారులు తీరుతున్నారు.దొడ్డు బియ్యానికి బదులు ఏప్రిల్ నెల నుంచి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం ఇస్తుండడంతో రేషన్ కార్డు దారుల్లో 90 శాతానికి పైగా తమకు కేటాయించిన బియ్యాన్ని తీసుకెళ్తున్నారు. ఫలితంగా రేషన్ షాపుల్లో రేషన్ బియ్యం స్టాక్ ఉ ండడం లేదు. పూర్తిగా ఉచితంగా అందులో సన్నబియ్యం ఇస్తుండడంతో పేదలంతా బియ్యం తీసుకెళ్లడానికి మొగ్గు చూపుతున్నారు.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యానికి తోడు, కేంద్ర ప్రభుత్వం మూడు నెలలకు సరిపడా బియ్యం ఇవ్వడానికి నిర్ణయించడంతో పేదలు రేషన్ బియ్యం షాపులకు పరుగులు పెడుతున్నారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా రేషన్ షాపుల ముందు లబ్ధిదారులు బియ్యం కోసం బారులు తీరుతున్నారు.మహబూబాబాద్ జిల్లాలో రేషన్ కార్డు దారులకు ఒకేసారి మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీకి అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో జిల్లాలోని మహబూబాబాద్, కేసముద్రం, తొర్రూరు, గార్ల, మరిపెడ, కొత్తగూడా మండల స్థాయి బియ్యం స్టాక్ పాయింట్ల నుంచి రేషన్ షాపులకు నిరంతరాయంగా లారీలు, ట్రాక్టర్ల ద్వారా బియ్యం రవాణా చేస్తున్నారు.జిల్లాలో 2 లక్షల 43 వేలకు పైగా రేషన్ కార్డులు ఉండగా, ప్రతినెల 4,805 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతుండగా, ఈసారి జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించి ఒకేసారి మూడు నెలల బియ్యం 14,415 మెట్రిక్ టన్నులు అవసరం కావడంతో, రైస్ మిల్లుల నుంచి సీఎంఆర్ కింద సేకరించి స్టేజ్ 1 గోదాము నుంచి స్టేజ్ 2 మండల స్థాయి స్టాక్ పాయింట్లకు పంపి అక్కడి నుంచి రేషన్ డీలర్లకు నేరుగా లారీల ద్వారా సరఫరా చేస్తున్నారు. కొద్దిసేపు కూడా గోదాం వద్ద బియ్యం లారీలను నిలపకుండా, ఇలా రాగానే అలా లారీలు, ట్రాక్టర్లలో దిగుమతి చేసి గ్రామాలకు తరలిస్తున్నారు.చేతగాక పోయినా తప్పకుండా బియ్యం కోసం నెల నెల రేషన్ షాపుకు పోవాల్సి వచ్చేది. రేవంత్ రెడ్డి సర్కారు వచ్చినంక సన్నబియ్యం ఇస్తుండడంతో వాటితోనే జీవనం గడుస్తోంది. ఇప్పుడు ప్రధానమంత్రి మోడీ మూడు నెలల బియ్యాన్ని ఒక్కసారే ఇవ్వడం, రేవంత్ రెడ్డి సారు ఆ బియ్యం పూర్తిగా సన్నవి ఇవ్వడం మాకు మంచి బువ్వ తినే అవకాశం దక్కింది. అట్లనే నెల నెల రేషన్ షాపుకు పోయే గోస తప్పించారు.

## నేడు ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రతి ఏడాది జూన్ 07న ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని జరుపుకుంటారు. మొట్టమొదటి సారిగా 2019లో ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. "ది ఫుచర్ ఆఫ్ ఫుడ్ సేఫ్టి" అనే నినాదంతో జెనీవాలోని అడిస్ అబాబా కాన్ఫరెన్స్‌లో ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలంటూ పిలుపునిచ్చారు. ప్రజల్లో ఆహారభద్రత పై మరింత అవగాహన కల్పించాలనే ఉ ద్దేశ్యంతో ఈ ఏడాది కూడా ఈ దినోత్సవాన్ని సరకొత్త థీమ్‌తో ఘనంగా నిర్వహించనున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఐక్యరాజ్యసమితికి చెందిన ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది.. "ఆహార భద్రత ప్రతి ఒక్కరి వ్యాపారం" అనే థీమ్‌గా తీసుకుని ప్రచార కార్యక్రమాలు చేపట్టడమే కాక ఆహార భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం దాని కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి తెలియజేయడమే ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం. ప్రైవేట్ రంగం, పౌర సమాజం, యూఎన్ సంస్థలు, ప్రజలు దీని కోసం పలు చర్యలు తీసుకునేలా ప్రోత్సహిస్తోంది.ఆహార భద్రత అనేది ప్రభుత్వాలు, ఉత్పత్తిదారులు, వినియోగదారులు మధ్య భాగస్వామ్య బాధ్యత. అంతేకాదు మనం తీసుకునే ఆహారం సురక్షితమైనదేనా అని నిర్ధారించడంలో రైతు నుంచి కూలి వరకు ప్రతి ఒక్కరి పాత్ర ఉంది. ఆహార భద్రత కోసం తగు చర్యలు తీసుకునేలా ప్రపంచ దేశాలను ప్రోత్సహించడం, ఆహార కొరత సమస్య ఉత్పన్నం కాకుండా చూడడం, ప్రజలు రకరకాల వ్యాధులను ఎదుర్కోనేలా వారికి పౌష్టికరమైన ఆహారం అందుబాటులో ఉండేలా చేయడం వంటివి తమ ప్రధాన ఎజెండాగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పేర్కొంది.

## నేత్రపర్వంగా అప్పన్న గరుడ సేవ

విశాఖపట్నం

వరాహలక్ష్మి నృసింహ స్వామి వారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్ఠింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## అనంత, బెంగళూరు మధ్య మెమూ ప్రారంభించిన ఎంపి అంబికా

అనంతపురంబెంగళూరు మధ్య మెమూ రైలు సేవలు అందుబాటులోకి వచ్చాయి. అనంతపురం రైల్వేస్టేషన్ లో ఈ రైలును ఎంపి అంబికా లక్ష్మీ నారాయణ.. గుంతకల్లు రైల్వే డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు.....

# గులాబీ బాటలో జగన్ అన్న

విజయవాడ, జూన్ 6 (

జగన్మోహన్ రెడ్డికెసిఆర్ ను ఫాలో అవుతున్నారా? ఆయన సలహాలతోనే రాజకీయం చేస్తున్నారా? ఆయన మాదిరిగానే ఇంట్లో ఉండి క్యాడర్ తో ఆందోళనలు చేయిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమానికి జగన్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు ఇచ్చారు. కానీ ఆయన మాత్రం ఎంచక్కా బెంగళూరు ప్యాలెస్ కు వెళ్లిపోయారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సైతం కేసీఆర్ ఇదే ఫార్ములాను అనుసరించారు. క్యాడర్ను, తెలంగాణ ప్రజలను ఉద్యమంలోకి దించి తాను మాత్రం ఫామ్ హౌస్ లో ఉండి పోయేవారు. ఇప్పుడు జగన్ పరిస్థితి అలానే ఉంది. అధికారపక్షంపై పోరాటం చేయాలని క్యాడర్ ను పురమాయించి.. ఆయన మాత్రం బెంగళూరు వెళ్ళిపోయారు. వెన్నుపోటు హైలెట్స్ తో సాయంత్రం తీరిగ్గా ఓ వీడియో కూడా రిలీజ్ చేశారు. వెన్నుపోటు గ్రాండ్ సక్సెస్ అంటూ ట్వీట్ చేశారు. అయితే ఇది అచ్చం కెసిఆర్ స్ట్రాటజీ మాదిరిగా ఉందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.జగన్ ఏదైనా ప్లాన్ చేశారంటే అది పక్కాగా ఉంటుంది. ఇటువంటి ఆందోళనలు జరిపినప్పుడు తాను మాత్రమే ఉండేలా ప్లాన్ చేసుకునేవారు. తానే స్వయంగా చేయాలనే స్వభావం ఆయనది. సెల్ఫ్ ప్రొజెక్షన్ కోసం జగన్ ఎక్కువగా పరితపిస్తుంటారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతు దీక్ష, నిరుద్యోగుల దీక్ష వంటివి చేపట్టినప్పుడు ఇటువంటి దృశ్యాలే కనిపించేవి. పాదయాత్ర తో పాటు ఓదార్పు యాత్ర సమయంలో ఫోకస్ అంత తన చుట్టూనే ఉండేలా జాగ్రత్త పడేవారు. కానీ నిన్న జరిగిన వెన్నుపోటు దినంలో మాత్రం అంత డిఫరెంట్ గా కనిపిస్తోంది. కెసిఆర్ మార్కు పాలిటిక్స్ అంటూ తేడా చూసుకుంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఉద్యమ సమయంలో కెసిఆర్ ఇలానే చేసేవారు. తాను ఇంట్లో కూర్చుని నేతలతో పాటు క్యాడర్ కు టాస్కులు ఇచ్చేవారు. తెలంగాణ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేసిఆర్ కు సహకరించాయి. ఏపీలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి పరోక్ష సాయం అందించారు కేసీఆర్. తెలంగాణ అసెంబ్లీ పోలింగ్ రోజున నాగార్జునసాగర్ ప్రాజెక్టు మీదకు ఏపీ పోలీసులకు పంపించి.. పరోక్షంగా కెసిఆర్ కు రాజకీయ లబ్ధి చేకూరేలా వ్యవహరించారు జగన్. కానీ ఆ ప్రయత్నం వర్కౌట్ కాలేదు. అయితే ఇప్పుడు ఇద్దరూ ప్రతిపక్షంలో ఉన్నారు. ఉమ్మడి శత్రువుగా చంద్రబాబు ఉ న్నారు. చంద్రబాబు మీద కోపంతో జగన్కు బాగా దగ్గరయ్యారు కెసిఆర్. అప్పటినుంచి వారి మధ్య రాజకీయ బంధం కొనసాగుతూనే ఉందిప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డికి సలహాదారులు లేరు. అందుకే కెసిఆర్ సలహాదారుడిగా మారిపోయారు అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాజకీయ వ్యూహకర్తగా, చాణుక్యుడిగా కెసిఆర్ కు పేరు ఉంది. అయితే ఆయన తెలంగాణలో సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అందుకే కనీసం ఏపీలో తన మిత్రుడు జగన్ బలపడితే.. తాను బలపడతాను అన్న రేంజ్ కు వచ్చినట్లు తెలుస్తోంది. ఆపై మొన్నటికి మొన్న జగన్మోహన్ రెడ్డి తనకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. పార్టీని కూడా నడపడానికి తన వద్ద డబ్బులు లేవని తేల్చేశారు. అయితే రాజకీయ సహచరులకు పార్టీలు నడిపేందుకు కేసీఆర్ ఆర్థిక సాయం చేస్తారన్న పేరు ఉంది. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన నేతలు తమ రాజకీయ అవసరాల కోసం కేసీఆర్ను ఆశ్రయిస్తారన్న టాక్ జాతీయస్థాయిలో ఉంది. ఇప్పుడు కూడా ఏపీలో జగన్మోహన్ రెడ్డికి తన విలువైన సలహాలతో పాటు ఆర్థిక సాయం అందిస్తున్నారని ప్రచారం అయితే జరుగుతోంది. నిన్నటి వెన్నుపోటు దినం లో జగన్మోహన్ రెడ్డి వ్యవహరించిన తీరు కేసీఆర్ కు అత్యంత దగ్గరగా ఉంది. దీంతో కెసిఆర్ ను జగన్ ఫాలో అవుతున్నారా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి.

# చిక్కని పట్టు

నెల్లూరు, జూన్ 6 (

వైసీపీ అధినేత జగన్‌కు ముందున్నది ముళ్లదారే. ఈ విషయంలో ఎలాంటి శషభిషలకు తావులేదు. ఆయన అనుకున్నట్టుగానో.. ఆయన ఊహించుకుంటున్నట్టుగానో.. ఏదీ సానుకూలంగా జరుగుతుందని భావించే పరిస్థితి ఇప్పుడు లేదు. తాజాగా చేపట్టిన 'వెన్నుపోటు దినం' దీనికి ప్రత్యక్ష నిదర్శనం. ఎందుకంటే.. ఆయన అనుకున్న విధంగా అయితే.. ఈ నిరసన సాగలేదు. పైగా గతంలో వైసీపీ పాలనలో పదవులు పొందినవారే.. ఇప్పుడు తీవ్ర విమర్శలతో చెలరేగిపోయారు. జగన్ నేరచరిత్ర ఇదీ అంటూ.. మాటలతో యుద్ధం ప్రకటించారు.వాస్తవానికి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసే నిరసనలకు.. మంచి ఫలితాలు ఆశించడం పార్టీలకు తప్పుకాదు. అయితే.. ఈ విష యంలో ఆచి తూచి అడుగులు వేయాలి. సమయం, సందర్భం కూడా చూసుకోవాలి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏమీ అమలు చేయడం లేదనే అనుకున్నా.. ప్రజల్లో ఇంకా అలాంటి ధోరణి కనిపించడం లేదు. "చంద్రబాబు ఉన్నారు.. చేస్తారు.. పవన్ కల్యా ణ్ ఉన్నాడు.. చేయిస్తాడు" అనే ఆశ సజీవంగా ఉందన్న విషయం తరచుగా వినిపిస్తూనే ఉంది. పైగా.. కళ్ల ముందు కూటమి చేసిన రహదారుల బాగుచేత, పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ పరీక్షలు.. వంటివి కనిపిస్తున్నాయి. సో.. ఈ నేపథ్యాన్ని జగన్ ఎక్కడో మిస్ అయ్యారు.ప్రజల నాడినిపట్టుకుని వారికి అనుకూలంగా పనిచేసిన పార్టీనే ప్రజల మధ్య ఉంటుంది. ప్రజలు కూడా అంగీకరిస్తారు. ఈ విషయంలో జగన్ పూర్తిగా విఫలమవుతున్నారు. ప్రజలు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్న అంశాలను పట్టుకుని.. వాటిపై ఆయన పోరాటాలకు దిగితే..కొంతమేరకైనా సింపతీ దక్కి ఉండేది. కానీ, అలా చేయలేదు. ఏడాది అయింది.. సూపర్ సిక్స్ అమలు చేయలేదన్న ఏకైక వాదనను తెరమీదికి తీసుకువచ్చారు. ఇది అట్టర్ ఫ్లాప్ అయింది. సాధారణ ప్రజలు కూడా పట్టించుకునే తీరిక లేకుండా పోయింది. ఎవరూ కలిసిరాలేదు. వైసీపీ నాయకులు చేసిన నిరసనలు రికార్డు కూడా చేరలేదు.మరోవైపు.. రాష్ట్రంలో ఎన్నికల ఫలితం వచ్చి ఏడాది పూర్తయిన నేపథ్యంలో కూటమి పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నాయి. ఇదేసమయంలో వైసీపీని ఏకేశాయి. దీనికి కారణం.. జగన్ ఇచ్చిన పిలుపే. అంతేకాదు.. కూటమి బలంతో పోల్చి నప్పుడు వైసీపీ బలం ఇప్పుడు చాలా వరకు తక్కువగానే ఉంది. అటు మీడియా పరంగా.. ఇటు నాయకుల పరంగా కూడా.. వైసీపీకి ఎదురు దెబ్బలు ఇంకా మానలేదు. ఈ క్రమంలో జగన్ అలివిమీరిన చింతనతో చేపట్టే కార్యక్రమాలకు ఇకనైనా బ్రేకులు వేయాలి. ప్రజల ఆమోదం పొందేలా వ్యవహరించాలి. అప్పుడు మాత్రమే ఆయన చేపట్టే నిరసనలకు, ఆయనకు కూడా విలువ ఉంటుందని అంటున్నారు పరిశీలకులు.

# కనీస జీతం 61వేల 960

కడప, జూన్ 6

వాళ్ల జీతం కూడా తగ్గకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలిటెక్నిక్ లెక్చరర్లకు సంబంధించి పోస్టుల రేషనలైజేషన్ కు సంబంధించి విచారణకు డిమాండ్లు వస్తున్నాయి. జాతీయ వైద్య కమిషన్ సలహాదారుడిగా డాక్టర్ శ్రీహరిబాబు నియమితమయ్యారు. ప్రభుత్వం హెల్త్ ఎడ్యుకేటర్ల హోదాను వైద్య మరియు ఆరోగ్య శాఖలో మార్చింది. తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ లెక్చరర్లకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఒప్పంద లెక్చరర్ల సేవలను ప్రభుత్వం పునరుద్ధరణ చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారి చేసింది. ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలలో ఇప్పటికే పని చేస్తున్న 39 ఒప్పంద లెక్చరర్స్ తో పాటు 116 వర్క షాప్ సిబ్బంది సేవలను కూడా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపింది. ప్రభుత్వం వీళ్ళ సేవలను జూన్ 1, 2025 నుంచి ఏప్రిల్ 30, 2026 11 నెలలపాటు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సర్వీస్ ను పొడిగిస్తూ ప్రభుత్వం వీరికి నెలకు రూ.61,960 జీతం చెల్లించేలాగ ఉత్తర్వులు జారీ చేసింది.నిజానికి డైరెక్టరేట్ వీరి జీతాన్ని రూ.54,060 కి తగ్గించేందుకు ప్రతిపాదనలను పంపించింది. అయితే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లెక్చలర్ల అభ్యర్థన మేరకు వారి జీతం తగ్గకుండా పూర్తి చర్యలు తీసుకున్నట్లు పాలిటెక్నిక్ ఆల్ కాంట్రాక్టు లెక్చరర్ అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. అధ్యాపకుల సంఘాలు పాలిటెక్నిక్ లెక్చర్ వల్ల పోస్టుల రేషనాలైజేషన్పై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ పోస్టులకు సంబంధించి హేతుబద్ధీకరణ సరిగ్గా జరగలేదని ఈ సంఘాలు ఆరోపిస్తున్నాయి. వీటిపై సరైన విచారణ జరపాలని గౌరవాధ్యక్షుడు వంటేరు శ్రీనివాసరెడ్డి.ఈ క్రమంలో ఆయన విద్యార్థుల సంఖ్యను పరిగణ లోకి తీసుకోకుండానే కొన్ని కాలేజీ లలో అవసరం లేకుండానే పోస్టులు ఇచ్చారని తెలిపారు. ఈ క్రమంలో ప్రస్తుతం కడప జిల్లా సింహాద్రిపురం పాలిటెక్నిక్ కాలేజీలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ కూడా అక్కడ ముగ్గురు ఫిజిక్స్ లెక్చరర్స్ ను కేటాయించారు అని తెలిపారు. అలాగే మెకానికల్ విభాగంలో సీనియర్ లెక్చరర్ ను అవసరం లేకపోయినా కూడా నియమించారని తెలిపారు.

# రేవంత్ మౌనం ఎందుకో...

హైదరాబాద్, జూన్ 6,

సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ టార్గెట్‌గానే పదేళ్ల పాటు రాజకీయ పోరాటం చేసి..సమయం వచ్చిన ప్రతీసారి గులాబీ పార్టీని, ఆ పార్టీ లీడర్లను కార్నర్ చేస్తూ వస్తూ ఉన్నారు. అధికారంలో ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా రేవంత్ మెయిన్ టార్గెట్ బీఆర్ఎస్సే. ఇష్యూ ఏదైనా..సమయం, సందర్భం కాకపోయినా కేసీఆర్ ప్రస్తావన లేకుండా రేవంత్ ప్రసంగం ముగిసేది కాదు. కానీ ఇప్పుడు బీఆర్ఎస్‌లో పెద్ద రచ్చే జరుగుతోన్న రేవంత్ రియాక్ట్ కాకపోవడం ఇంట్రెస్టింగ్‌గా మారింది.ఎమ్మెల్సీ కవిత లెటర్, కేటీఆర్ టార్గెట్‌గా ఆమె విమర్శలు ఒక ఎత్తు అయితే..కేసీఆర్‌కు కాళేశ్వర కమిషన్ నోటీసులపై ధర్నా చేశారు కవిత. అంతేకాదు గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా మాటల తూటాలు పేలుస్తున్నారు. కవిత అధికార పార్టీని అంత టార్గెట్ చేస్తున్నా, బీఆర్ఎస్‌లో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని చర్చ జరుగుతున్నా రేవంత్ రెడ్డి మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఏ చిన్న ఇష్యూపైనా అయినా వెంటనే రియాక్ట్ అయ్యే రేవంత్..ఆ పార్టీలో పెద్ద దుమారే చలరేగుతున్నా ఎందుకు స్పందించడం లేదన్న చర్చ మొదలైంది.అంతేకాదు కేసీఆర్‌కు కవిత రాసిన లేఖ వెనుక సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్న ప్రచారం జరిగింది. రేవంత్‌రెడ్డే కవితతో లేఖ రాయించారన్న గుసగుసలు వినిపించాయి. అంతే కాకుండా కవిత కేసీఆర్‌కు రాసిన లెటర్ లీకవ్వడం వెనుక కూడా రేవంత్ రెడ్డి ఉన్నారన్న టాక్ వినిపించింది. ఇదే సమయంలో కవిత కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారని ప్రచారం జరిగింది.ఆరుగురు ఎమ్మెల్యేలతో వస్తానని మంత్రి పదవి ఇవ్వాలని ఆమె కాంగ్రెస్ అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టారనే వార్తలు వచ్చాయి. ఆ ప్రచారాన్ని కవిత కొట్టేపారేశారు. అక్కడితో ఆగకుండా కాంగ్రెస్ మునిగిపోయే నావ, ఆ పార్టీలో తానెందుకు చేరతానంటూ కామెంట్ చేశారు కవిత. ఆమె వ్యాఖ్యలపై మంత్రుల నుంచి హస్తం పార్టీ సీనియర్ లీడర్ల వరకు అందరూ రియాక్ట్ అయ్యారు. రేవంత్ మాత్రం ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిరేపుతోన్న అంశం.మాజీ సీఎం కేసీఆర్‌కు సంబంధించిన ఏ అంశంపైనైనా క్షణాల్లో రియాక్ట్ అయ్యే సీఎం రేవంత్..ఈ సారి కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కుమ్ములాటలు నడుస్తున్నా ఎందుకు స్పందించడం లేదన్నది అందరిలో మెదిలే ప్రశ్న. అందులోనూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టార్గెట్‌గా కవిత చేసిన విమర్శలు, ఆరోపణలపై రేవంత్ రెడ్డి తప్పనిసరిగా రెస్పాండ్ అవుతారని అంతా భావించారు. బీఆర్ఎస్ పార్టీలోని అన్ని అంశాలపై నేరుగా మాట్లాడకపోయినా కనీసం మీడియాతో చిట్ చాట్‌లోనైనా స్పందించే రేవంత్ ఈ సారి ఎందుకు మౌనంగా ఉ న్నారన్నదే రాజకీయవర్గాల్లో ఆసక్తి రేపుతోంది.కనీసం కవిత కేసీఆర్‌కు రాసిన లేఖ వెనుక సీఎం రేవంత్ ఉన్నారన్న ప్రచారం జరిగినప్పుడైనా ఆయన స్పందిస్తారని రాజకీయవర్గాలు భావించాయి. కానీ రేవంత్ సైలెంట్‌గానే ఉంటూ వస్తున్నారు. అదీ కాకుండా కవిత కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారన్న చర్చ జరిగినప్పుడు కూడా రేవంత్ రెస్పాండ్ కాలేదు. తాను జైల్లో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసే ప్రయత్నం జరిగిందని కూడా కవిత చిట్‌చాట్‌లో చెప్పుకొచ్చారు.మాట్లాడితే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనని విమర్శించే రేవంత్..కవిత అంత మంచి అస్త్రం అందించినా ఎందుకు రియాక్ట్ కాలేదన్నది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఈ అంశాల్లోనే కాదు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులిచ్చిన అంశంపైనా ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి స్పందించలేదు. ఇలా కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్‌కు సంబంధించిన ఏ అంశంపైనా ముఖ్యమంత్రి రియాక్ట్ కావడం లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ పేరెత్తితేనే ఒంటికాలుపై లేచే రేవంత్ రెడ్డి..ఇంత జరుగుతున్నా ఎందుకు మౌనం వహించారన్నదే తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో ఆసక్తి రేపుతోంది.

## వనస్థలిపురంలో మహిళ ఆత్మహత్య

### తల్లిప్రేమకు దూరమైన ముగ్గురు చిన్నారులు

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకరమైన సంఘటన చోటు చేసుకుంది.

దంపతులమధ్య చోటుచేసుకున్న విన్న వివాదంలో భార్య ఇంట్లో ఉరి వేసుకున్న ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటనలో ముగ్గురు చిన్నారులు తల్లి ప్రేమకు దూరమైన విషాద సంఘటన గురువారం రాత్రి వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం. వనస్థలిపురం కాంప్లెక్స్ సమీపంలో నివాసం ఉండే నవ్య (26) సురేష్ (28) భార్య భర్తలు, వీరికి ముగ్గురు పిల్లలు సంతానం, శివకుమార్ (4), సాయి శంకర్(2) వెర్రీ(4 నెలలు) వృత్తిరీత్యా సురేష్ ఎలక్ట్రిషియన్. దాదాపు ఆరు సంవత్సరాల క్రితం సవ్య సురేష్ లు ఇద్దరు ప్రేమ వివాహం చేసుకొని వనస్థలిపురం ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా ఇరువురి మధ్య మనస్పర్థలు ఏర్పడి తరచూ గొడవలు జరుగుతున్న క్రమంలో నవ్య ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంట్లో పిల్లలు ఏడుపు విన్న స్థానికులు తలుపు తట్టినప్పటికీ సవ్య నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు..

# ఏపీలో తృప్తి క్యాంటిన్లు...

విశాఖపట్టణం, జూన్ 6 (

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తృప్తి క్యాంటీన్లను ప్రారంభిస్తున్న సంగతి తెలిసిందే. తొలుత నెల్లూరులో ప్రారంభించిన తృప్తి క్యాంటీన్లకు మంచి ఆదరణ, స్పందన వస్తోంది. నెల్లూరులో మొదటి తృప్తి క్యాంటీన్‌ను మే నెల 5న మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రభుత్వం విశాఖపట్నం, విజయవాడలో మరో ఆరు క్యాంటీన్లు ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల (డ్వాక్రా మహిళలు) సభ్యులకు ఉపాధి కల్పించడం కోసం ఈ క్యాంటీన్లను తీసుకొచ్చారు. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు బ్యాంకు నుంచి పెట్టుబడి నిధి కింద రుణాలు అందిస్తారు.. వాటితో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారు.ఇప్పుడు విశాఖపట్నంలో 4, విజయవాడలో 2 తృప్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నారు.. వీటికి కావాల్సిన కంటెయినర్లు, మిగిలిన ఏర్పాట్లు చేస్తున్నారు.ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు దాదాపు రూ.13.50 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. నగరపాలక సంస్థ స్థలంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఈ క్యాంటీన్లు పెట్టుకోవచ్చు. స్థలానికి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదు.. విద్యుత్ సరఫరా కూడా ఉచితంగా అందిస్తారు. ఈ క్యాంటీన్లు విజయవంతం అయితే మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ఆలోచనలో ఉన్నారు అధికారులు.వీటితో పాటుగా ఈ ఏడాది మార్చి 8 నుంచి జూన్ 8 మధ్య కర్నూలులో 10, ఆదోనిలో 2, ఎమ్మిగనూరులో 1 తృప్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నంద్యాల జిల్లాలో కూడా మరో 10 క్యాంటీన్లు ఏర్పాటు చేస్తారు. ఈ తృప్తి క్యాంటీన్లను నడిపేందుకు స్వయం సహాయక సంఘాల నుంచి ఒక్కో యూనిట్‌కు నలుగురు మహిళా సభ్యులను ఎంపిక చేస్తారు. ప్రభుత్వం 20 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పుతో కంటెయినర్‌ను అందిస్తుంది. అలాగే క్యాంటీన్‌లో అందించే వంటకాలు, నిర్వహణపై శిక్షణ అందిస్తారు. అలాగే పర్యావరణానికి మేలు చేసేలా వంట చేయడానికి ఎలక్ట్రిక్ పరికరాలు.. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ పవర్‌ను కూడా ఉపయోగిస్తారు.ఈ తృప్తి క్యాంటీన్లలో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం అందుబాటులో ఉంటాయి. అలాగే అనుభవజ్ఞులైన చెఫ్‌లు ఉంటారు.. అధికారులు ఎప్పటికప్పుడు అక్కడ అందించే ఫుడ్‌ను తనిఖీ చేస్తారు.. అవసరమైన సూచనలు చేస్తారు. ప్రజలకు సంతృప్తికరమైన భోజనం అందించి.. వారి నుంచి అభిప్రాయాలను తెలుసుకొని క్యాంటీన్లను సమర్థంగా నడిపిస్తారు. ఈ క్యాంటీన్లు నగరాలు, పట్టణ ప్రాంతాల్లోని ముఖ్యమైన కూడళ్లలో, హైవేలకు దగ్గరలో ఏర్పాటు చేస్తారు. ఇవి 24 గంటలు పనిచేస్తాయి. మొత్తం మీద తృప్తి క్యాంటీన్లలో రుచికరమైన భోజనం అందుబాటులో ఉ ంటుంది.. విశాఖపట్నం, విజయవాడవాసులకు పండగే అని చెప్పాలి.

## ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం!!

గోదావరిఖని :

ఆల్ ఇండియా ర్యాంకరుకు ఆర్థిక సహాయం అందజేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల. ఇటీవల విడుదల అయిన జేఈఈ అడ్వాన్స్డ్ ఫలితాల్లో కళాశాల విద్యార్థి రాచపల్లి మోక్షిత్ 2835వ ర్యాంకు సాధించిన నేపథ్యంలో పైచదువుల నిమిత్తం పేదరికం అడ్డు కాకూడదు అనే ఆలోచనతో 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చైర్మన్, ప్రిన్సిపల్ అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ... జేఈఈ అడ్వాన్స్డ్ విద్యారత్నకు కృష్ణవేణి వికాస్ చేయూత అందించడం అదృష్టంగా, బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. టాపర్లు పేదరికం అనే ఇబ్బందితో పైచదువులకు ఎలాంటి ఆటంకం ఏర్పడకూడదు అనే ఉద్దేశ్యంతో ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. చివరి శ్వాస వరకు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల రూపంలో ఎడ్యుకేషన్ సర్వీస్ అందిస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వెంకన్న మరియు లెక్చరర్లు, జేఈఈ అడ్వాన్స్డ్ 2025 ఆల్ ఇండియా ర్యాంకర్ మోక్షిత్ మాతృమూర్తి పాల్గొన్నారు.

## ఇతనాల్ కంపేనీపై దాడి కేసు ఏ3 గా సబ్ జైలర్

జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దదన్వాడా ఇత్తనల్ ఫ్యాక్టరీ పై దాడి కేసులో కీలక పరిమాణం జరిగింది. రైతులను రెచ్చగొట్టి దాడులకు ఉసిగొలిపాడు అని నాగర్ కర్నూల్ సబ్ జైలర్ నాగరాజుపై రాజోలి పోలీసులు కేసు నమోదు చేసారు. ఎఫ్ఐఆర్ లో ఏ 3 గా నాగరాజును చేర్చారు.

## డీఎస్సీ పరీక్షలు ప్రారంభం ఉమ్మడి కర్నూలు జిల్లాలో 88,860 మంది అభ్యర్థులు

కర్నూలు

ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడాలన్న నిరుద్యోగ యువత కలసాకారమవుతోంది. ఆరేళ్లుగా నిరీక్షిస్తున్న నిరుద్యోగుల స్వప్నం డీఎస్సీ ను కూటమి ప్రభుత్వం నెర వేరుస్తోంది.ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,645 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. కర్నూలు జిల్లాలో 55,177 మంది, నంద్యాలలో 33,683 మంది దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం నుంచి 23 రోజుల పాటు జరిగే పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వీరి కోసం కర్నూలులో 8, నంద్యాలలో 5, హైదరాబాద్లో 9 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేశారు. కేంద్రానికి రెండు గంటల ముందే చేరుకోవాలని నోడల్ అధికారి, కర్నూలు డీఈవో శామ్యూల్ పాల్ పాల్ సూచించారు.

## గణేష్ ఆలయ పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం పాల్గోన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్

సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ కు ఇటీవలే నియమితులైన నూతన పాలక కమిటి సభ్యులు టెంపుల్ ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్, సభ్యులు నరేందర్ యాదవ్, జాజుల ఆంజనేయులు, నాగులపల్లి మల్లేష్, వి. సంతోష్, రామ్ సాయి కుమార్, బట్టు బిక్షపతి, నందికంటి నాగమణి, నరేందర్, వేణుగోపాల్ చారి, అనిల్ యాదవ్, నిమ్మ వందన, మాణిక్య ప్రభు, వంగ నరేష్ ల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు ఎమ్మెల్యే శ్రీగణేష్.

సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ ఎంతో పేరొందిన దేవాలయం, ఎంతో విశిష్టత ఉందని అలాంటి దేవాలయానికి పాలక కమిటి సభ్యులు గా నియమితులవడం అదృష్టం అని అను నిత్యం వేలాది భక్తులు దర్శించుకుంటారని ఆలయాన్ని సమర్థంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఆలయానికి పార్కింగ్ సమస్య ఉందని అది పరిష్కరించడానికి ప్రయత్నం చేద్దామని ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయసహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు.

స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అందరికి సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని వినాయకున్ని వేడుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ఆయనకు వేద ఆశీర్వచనంతో పాటు తీర్ద ప్రసాదాలు అందించారు.

## కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్

పాలసముద్రంశ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం వద్దనున్న నాసిన్ కేంద్రంలో నిర్వహించే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ని శు క్రవారం ఉదయం రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసి నంది విగ్రహాన్ని, పుష్పగుచ్ఛంను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌలి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత గారు, హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి గారు పాల్గొన్నారు.

## ట్రంప్.. మస్క్ మధ్య పెరుగుతున్న దూరం

న్యూయార్క్, జూన్ 6,

రిపబ్లికన్ టాక్స్ బిల్లుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు. వారి స్నేహంలో చీలికలు వస్తున్నట్లు కనిపిస్తున్నాయి. టాక్స్ బిల్లుపై డొనాల్డ్ ట్రంప్ అసంతృప్తి వ్యక్తం చేయగా, ఎలాన్ మస్క్ స్పందిస్తూ, తాను లేకపోతే డొనాల్డ్ ట్రంప్ ఎన్నికల్లో గెలిచేవారు కాదని అన్నారు.ఎలాన్ మస్క్ ఎక్స్ లో ఇలా రాసుకొచ్చారు, “నేను లేకుండా ట్రంప్ ఎన్నికల్లో ఓడిపోయేవారు, డెమోక్రటిక్ పార్టీ హౌస్‌ను నియంత్రించేవాళ్లు. రిపబ్లికన్లు సెనేట్‌లో 51-49గా ఉండేవారు.” దీనికి ముందు, డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, రిపబ్లికన్ టాక్స్ బిల్లును ఎలాన్ మస్క్ వ్యతిరేకించినందుకు తాను చాలా నిరాశకు గురయ్యానని అన్నారు. ట్రంప్ మాట్లాడుతూ ఎలాన్ మస్క్‌కు వైట్ హౌస్ గుర్తుకు వస్తుందని, అతను ట్రంప్ డిరేంజ్‌మెంట్ సింద్రోమ్‌తో బాధపడుతున్నాడని అన్నారు. న్యూస్ ఏజెన్సీ అసోసియేటెడ్ ప్రెస్ ప్రకారం, డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, “నేను ఎలాన్ వైఖరి పట్ల చాలా నిరాశకు గురయ్యాను. నేను ఎలాన్‌కు చాలా సహాయం చేశాను.” అని అన్నారు. అధ్యక్షుడు అత్యంత సన్నిహితమైన ఎలాన్ మస్క్‌ను విమర్శించారు, కొన్ని రోజుల క్రితం టెస్లా సీఈఓ అమెరికా అధ్యక్షుడి వ్యయ బిల్లును వ్యతిరేకించి, దానిని అసహ్యకరమైనదిగా అభివర్ణించారు.సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో ఇలా రాశారు, “క్షమించండి, కానీ నేను దీన్ని భరించలేను. ఈ అగౌరవకరమైన కాంగ్రెస్ వ్యయ బిల్లు చాలా అవమానకరమైంది. దీనికి ఓటు వేసిన వారికి సిగ్గుండాలి: మీరు తప్పు చేశారని మీకు తెలుసు. మీకు తెలుసు.”బిల్లును విమర్శిస్తూ, ప్రజలను తమ ప్రతినిధులను సంప్రదించి ఈ చట్టాన్ని రద్దు చేసేలా డిమాండ్ చేయాలని ఎలాన్ మస్క్ కోరారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా పోస్టు పెడుతూ, “ఈ వ్యయ బిల్లు అమెరికా చరిత్రలో రుణ పరిమితి పెంచేదిగా ఉంటుందని! ఇది రుణ బానిసత్వ బిల్లు.”మస్క్ ఈ విమర్శలు చేసిన సమయంలో సెనేట్‌లో బిల్లుపై ట్రంప్ తన అభిప్రాయాన్ని చెబుతున్నారు. బిల్లుకు సంబంధించి మస్క్ చేసిన బహిరంగ విమర్శలపై వైట్ హౌస్ స్పందిస్తూ, అధ్యక్షుడు తన అభిప్రాయాన్ని మార్చుకోరని తెలిపింది.వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ మాట్లాడుతూ, “ఎలాన్ మస్క్ ఈ బిల్లుపై ఎలాంటి వైఖరి కలిగి ఉన్నారో అధ్యక్షుడికి ఇప్పటికే తెలుసు.ఇది అధ్యక్షుడి అభిప్రాయాన్ని మార్చదు. ఇది గొప్ప అద్భుతమైన బిల్లు, ఆయన దానికి కట్టుబడి ఉన్నారు” ఎక్స్ వేదికగా దీనిపై పెద్ద సుదీర్ఘమైన డిబేట్ రన్ చేస్తున్నారు ఎలాన్ మస్క్. పనిలో పనిగా అమెరికాలో మరో రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఉందని అది న్యూ బ్లడ్‌తో నిండి ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పార్టీ పెట్టే అంశంపై స్పందన కోరేందుకు ఓ పోల్‌ను కూడా రన్ చేస్తున్నారు.

## పెళ్లికి ముందు సెక్స్... 100 కొరడా దెబ్బల శిక్ష

జకర్తా, జూన్ 6,

సహజీవనమే ఇప్పటి ప్రపంచంలో కామన్ అయిపోతోంది. అలాంటిది పెళ్లి నిశ్చమయ్యాక శృంగారం చేస్తే శిక్షలు వేస్తారా ?. ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. వేస్తారు. ఈ ఇండొనేషియా జంట శిక్షలు అ?భవించింది కూడా. ఇండోనేషియాలోని అసెహ్ ప్రావిన్స్‌లో ఒక జంట వివాహానికి ముందు లైంగిక సంబంధం కలిగి ఉ న్నందుకు షరియా చట్టం కింద ఒక్కొక్కరికి 100 కొరడా దెబ్బల శిక్షను బహిరంగంగా అమలు చేశారు. అసెహ్ ఇండోనేషియాలో షరియా చట్టాన్ని అమలు చేసే ఏకైక ప్రాంతం. ఇక్కడ వివాహేతర సంబంధాలు, స్వలింగ సంబంధాలు, మద్యం సేవనం, జూదం వంటి నేరాలకు బహిరంగ కొరడా దెబ్బల శిక్ష విధిస్తారు.బాండా అసెహ్‌లోని ఒక బహిరంగ పార్క్‌లో ఈ జంట ఒక్కొక్కరూ 100 కొరడా దెబ్బల శిక్షను అనుభవించారు. పురుషుడికి శిక్షను రాటన్ కర్రతో అమలు చేశారు. మహిళా నిందితురాలిని ఒక మహిళా షరియా పోలీసు అధికారి కొరడాతో కొట్టింది. ఈ శిక్షను స్థానిక అధికారులు, వైద్య సిబ్బంది పర్యవేక్షించారు . జనం సమక్షంలో ఈ శిక్ష అమలు చేశారు. వీరితో పాటు మద్యం సేవనం, ఆన్‌లైన్ జూదం సంబంధిత నేరాలకు మరో ముగ్గురు వ్యక్తులు మొత్తం 49 కొరడా దెబ్బల శిక్షను అనుభవించారు. అసెహ్ ఇండోనేషియాలో 2001లో కేంద్ర ప్రభుత్వం చేసిన ఒక ఒప్పందం ద్వారా ప్రత్యేక స్వయంప్రతిపత్తిని పొందింది. దీర్ఘకాల సెపరటిస్ట్ తిరుగుబాటును అణచివేయడానికి. 2015లో, అసెహ్‌లో షరియా చట్టాన్ని ఒక శాతం జనాభా ఉండే గైర్-ముస్లిములకు కూడా వర్తింప చేశారు. ఇది వివాహేతర సంబంధాలు, స్వలింగ సంబంధాలు, జూదం, మద్యం సేవనం, మహిళలు గట్టి దుస్తులు ధరించడం, పురుషులు శుక్రవారం ప్రార్థనలు చేయకపోవడం వంటి నేరాలకు 100 కొరడా దెబ్బల వరకు శిక్షలను అనుమతిస్తుంది. ఈ బహిరంగ కొరడా శిక్షలు మానవ హక్కుల సంస్థల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొంటున్నాయి. ఈ శిక్షను అవమానకరమైనది , అమానవీయమైనదిగా ప్రకటించాయి. అమ్నెస్టీ ఇంటర్నేషనల్ వంటి సంస్థలు ఈ శిక్షలు ఇండోనేషియా సంతకం చేసిన అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందాలను ఉ ల్లంఘిస్తాయని వాదించాయి. అయితే అసెహ్ జనాభాలో ఈ శిక్షలకు గణనీయమైన మద్దతు ఉంది. మత ఉల్లంఘనలను నిరోధించడానికి ఒక సాంప్రదాయక మార్గంగా ప్రజలు నమ్ముతూంటారు. ఇండోనేషియా జాతీయ క్రిమినల్ కోడ్ వివాహేతర సంబంధాలను నియంత్రించదు, కానీ 2022లో ఆమోదించిన కొత్త క్రిమినల్ కోడ్ 2026 నుండి వివాహేతర శృంగారాన్నిను నేరంగా పరిగణిస్తుంది. అయితే, అసెహ్‌లో షరియా చట్టం ఈ నేరాలను ఇప్పటికే నిషేధించి శిక్షలు అమలు చేస్తోంది.

## దుమ్ము రేపుతున్న ఇండియన్ ఉమెన్

ముంబై, జూన్ 6,

భారతీయ మహిళలు కేవలం గృహాలకు మాత్రమే పరిమితం కాకుండా, అన్ని రంగాలలో తమ సత్తాను చాటుతున్నారు. ఆర్థిక రంగం, టెక్నాలజీ, కళలు, స్టార్టప్‌ల వంటి వివిధ రంగాలలో మార్పునకు కారణమవుతున్న 97 మంది స్ఫూర్తిదాయకమైన భారతీయ మహిళలను గుర్తిస్తూ..కాండెర్ హురున్ ఇండియా సంయుక్తంగా 2025 సంవత్సరానికి గాను తొలి ‘కాండెర్ హురున్ ఇండియా మహిళా నాయకుల జాబితా’ ను విడుదల చేశాయి.

భారతీయ మహిళలు కేవలం గృహాలకు మాత్రమే పరిమితం కాకుండా, అన్ని రంగాలలో తమ సత్తాను చాటుతున్నారు. ఆర్థిక రంగం, టెక్నాలజీ, కళలు, స్టార్టప్‌లవంటి వివిధ రంగాలలో మార్పునకు కారణమవుతున్న 97 మంది స్ఫూర్తిదాయకమైన భారతీయ మహిళలను గుర్తిస్తూ..కాండెర్ హురున్ ఇండియా సంయుక్తంగా 2025 సంవత్సరానికి గాను తొలి ‘కాండెర్ హురున్ ఇండియా మహిళా నాయకుల జాబితా’ ను విడుదల చేశాయి. ఈ జాబితాలో నిలిచిన మహిళలు తమ అసాధారణమైన నాయకత్వ లక్షణాలతో దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతున్నారు.మార్కెట్ లీడర్‌షిప్‌ను పరిగణనలోకి తీసుకుంటూ వారు నాయకత్వం వహిస్తున్న కంపెనీల విలువ ఆధారంగా అగ్రశ్రేణి 10 మంది మహిళా ప్రొఫెషనల్స్‌కు ర్యాంకులు ఇచ్చారు.

శాంతి ఏకాంబరం కోటక్ మహీంద్రా బ్యాంక్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శాంతి ఏకాంబరం, తన కంపెనీ విలువ రూ.3.81 లక్షల కోట్లు కావడంతో ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు.

పర్మిందర్ చోప్రా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన పర్మిందర్ చోప్రా, తన కంపెనీ విలువరూ.1.44 లక్షల కోట్లతో ఆమె తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ జాబితా దేశంలోని ఆర్థిక కార్పొరేట్ రంగాలలో మహిళల ఆధిపత్యాన్ని సూచిస్తుంది.అలాగే ఫస్ట్ జనరేషన్ వెల్త్ క్రియేటర్లుగా తమకంటూ ఒక గుర్తింపును ఏర్పరచుకున్న మహిళల జాబితాలో రాధా వేంబు ముందున్నారు.

రాధా వేంబు: జోహో సహ-వ్యవస్థాపకురాలు అయిన రాధా వేంబు రూ.55,300 కోట్ల వ్యక్తిగత సంపదతో ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఆమె ఇండియా రిచ్ లిస్ట్ 2024, గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024, ఫిలాంత్రోపీ లిస్ట్ 2024 వంటి పలు ప్రతిష్టాత్మక జాబితాలలో కూడా స్థానం సంపాదించుకున్నారు.

జయశ్రీ ఉల్లాల్ : అరిస్టా నెట్‌వర్క్స్ సీఈఓ అయిన జయశ్రీ ఉల్లాల్, రూ.48,900 కోట్ల వ్యక్తిగత సంపదతో ఈ విభాగంలో ఆమె తర్వాతి స్థానంలో ఉన్నారు.

తమ స్వయంకృషితో సంపదను సృష్టించుకున్న మహిళల జాబితా ఇది. వ్యాపార విలువలు, ఇన్వెస్ట్ మెంట్ అసెట్స్ లను పరిగణలోకి తీసుకుని ఈ జాబితాను రూపొందించారు.నెక్స్ట్ జనరేషన్ నాయకుల జాబితాలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాదర్ మల్హోత్రా మొదటి స్థానంలో నిలిచారు. ఆమె నాయకత్వంలో హెచ్‌సీఎల్ టెక్ ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. 60 దేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తూ రూ.1.11 లక్షల కోట్ల ఆదాయాన్ని సాధించింది. 2025 మార్చిలో శివ్ నాదర్ తన హెచ్‌సీఎల్ షేర్లలో 47 శాతం రోష్నీ నాదర్ మల్హోత్రాకు బహుమతిగా ఇవ్వడంతో ఆమె మెజారిటీ వాటాదారుగా మారారు. దీనితో ఆమె భారతదేశంలో మూడవ అత్యంత సంపన్న వ్యక్తిగా, ప్రపంచంలో ఐదవ అత్యంత సంపన్న మహిళగా అవతరించారు.

ముంబై మహిళా నాయకత్వానికి కేంద్రం!

ఈ జాబితాలో ఉన్న 97 మంది మహిళలలో 38 మంది ముంబై కేంద్రంగా పనిచేస్తున్నారు. దీనితో ముంబై భారతదేశంలో మహిళా నాయకత్వానికి అతిపెద్ద కేంద్రంగా అవతరించింది. ఢిల్లీ 12 మందితో, బెంగళూరు 10 మంది నాయకులతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. భారతీయ యువ మహిళలు చాలా తక్కువ వయసులోనే నాయకత్వ స్థానాలను చేపడుతున్నారు. ఈ జాబితాలో ఉన్న మహిళల సగటు వయస్సు 51 సంవత్సరాలు. వారిలో సుమారు 25 శాతం మంది 26 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు వారు.

మృణాల్ పాంచల్ : 26 ఏళ్ల మృణాల్ పాంచల్, ఎంఆర్‌యూచా బ్యూటీ ఇన్ఫ్లుయెన్సర్ ఫౌండర్ విభాగంలో 5.5 మిలియన్ల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లతో అగ్రస్థానంలో ఉన్నారు.

శ్రద్ధా కపూర్ : అత్యధిక మంది ఫాలోవర్లు ఉన్న సెలబ్రిటీ ఇన్వెస్టర్ శ్రద్ధా కపూర్, 94.1 మిలియన్ల ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లతో ముందున్నారు. ఆమె మైగ్లామ్, షూన్య వంటి బ్రాండ్‌లలో పెట్టుబడులు పెట్టారు.దేవాన్షి కేజ్రీవాల్ 28 ఏళ్ల దేవాన్షి కేజ్రీవాల్, స్కిల్‌మాటిక్స్ సహ-వ్యవస్థాపకురాలు, ఈ జాబితాలో అతి పిన్న వయస్సు గల వ్యాపార నాయకురాలు.అర్పితా సింగ్: మరోవైపు, 87 ఏళ్ల కళాకారిణి అర్పితా సింగ్ ఈ జాబితాలో అత్యంత వృద్ధురాలు. క్రియేటివిటీకి వయస్సుతో సంబంధం లేదని ఆమె నిరూపించారు.రోహిణి నిలేకని దాతృత్వ రంగంలో రోహిణి నిలేకని ప్రత్యేకంగా నిలిచారు. తన ఫౌండేషన్ ద్వారా రూ.154 కోట్లు విరాళంగా ఇచ్చారు.

## జీవీఎంసీ భేటీలో ఉద్రిక్తత

విశాఖపట్నంవిశాఖ జీవీఎంసీ సర్వసభ్య సమావేశం జరిగింది. మేయర్గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైన తర్వాత జరు గుతున్న తొలి సమావేశం కావడం, అంతేకాకుండా కౌన్సిల్ లో ఇంతవరకూ విపక్షంగా ఉన్న కూటమి అధికారపక్షంగా, అధికారపక్షమైన వైసీపీ విపక్షంగా వ్యవహరించనుండడం తో సమావేశంలో గందరగోళ పరిస్థితి నెలకొంది. మేయర్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం కోసం ఇప్పటికే 27 అంశాలతో అజెండాను తయారుచేసి సభ్యు లకు అందజేశారు. టేబుల్ అజెండాగా మరి కొన్ని అంశా లను కౌన్సిల్లో చర్చకు పెట్టే అవకాశం ఉంది.

## శ్రీవారి సేవలో నల్లారి

తిరుమల

తిరుమల శ్రీవారిని ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి సీనియర్ రాజకీయ నాయకుడు బిజెపి నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు... ఉదయం నైవేద్య సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలోకి వెళ్లిన ఆయనకు అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు.... గర్భగుడిలోని మూలమూర్తిని దర్శించుకున్నాక హుండీలో కానుకలు సమర్పించి మ్రొక్కులు చెల్లించిన కిరణ్ కుమార్ రెడ్డి కుటుంబానికి రంగనాయకులు మండపంలో పండితులు వేదాశీర్వచనం అందజేయగా, అధికారులు స్వామివారి వస్త్రం కప్పి తీర్థప్రసాదాలను అందజేశారు....అంతకముందు ఆయన స్వామివారి తలనీలాలు మొక్కుబడి తీర్చుకున్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ఛీఫ్ విప్

తిరుమల

తిరుమల శ్రీవారిని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి దర్శించుకున్నారు.. ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో ఆయన కుటుంబ సమేతంగా స్వామివారి ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన మహేందర్ రెడ్డి రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు..

## రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి

పెద్దపల్లి

సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ బైకును ఢీకొనడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు పాలకుర్తి మండలం బసంత్ నగర్ కు చెందిన దంపతులు రాము-అనూషగా గుర్తించారు. మృతుల కూతురు సహస్ర కు స్వల్ప గాయాలు అయ్యాయి. ఆమెను కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. బసంతనగర్ నుండి హుజురాబాద్ పెళ్లికి వెళ్తున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## రైతు మహోత్సవంలో పాల్గోన్న మంత్రులు పొన్నం, తుమ్మల

హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మార్కెట్ కమిటీ లో ఏర్పాటు చేసిన రైతు మహోత్సవం కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన 150 కి పైగా స్టాల్ లను మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. స్టాల్ లలో ఆయిల్ ఫామ్, ప్రకృతి సిద్ధంగా పండించిన కూరగాయలు, ఉద్యానవన,పట్టు పరిశ్రమకు సంబంధించిన వాటిని పరిశీలించారు. భారీగా దిగుబడి వచ్చిన పామాయిల్ పంట పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పట్టుగుళ్ళ దండలను పరిశీలించారు. నూనె గింజల ఉత్పత్తి స్టాల్ లను పరిశీలించారు. ఆధునిక సాంకేతికత తో కూడిన వ్యవసాయంలో అధునాతన యంత్రాలను పరిశీలించారు. డ్రిప్ ఇరిగేషన్ ,కొత్తగా వచ్చిన స్ప్రింక్లర్లను పరిశీలించారు. పండ్ల రకాల నూతన వంగడాలను పరిశీలించారు. వివిధ రకాల పంటల విత్తనాలను పరిశీలించారు. చీడ పీడల నుండి పంటలను రక్షించడానికి ఉపయోగించే క్రిమి సంహారక మందుల గురించి ఆరా తీశారు. నీలి విప్లవం ద్వారా చేప పిల్లల ఉత్పత్తి ,శనిగరం ప్రాజెక్ట్ లో విడుదల చేసిన చేపలను ఎక్స్పరిమెంట్ ద్వారా అధికారులు వివరించారు. పాడి పరిశ్రమ పాల ఉత్పత్తి స్టాల్ లు ,మేకలు ,గొర్రెలు ,ఆవులు ,గేదెలు ,కృత్రిమ గర్భధారణ తదితర వాటినీ పరిశీలించారు..

## అక్కినేని వారి ఇంట పెళ్లి సందడి

హైదరాబాద్

శుక్రవారం తెల్లారిజామున 3 గంటలకు నటుడు అఖిల్ అక్కినేని, జైనాబ్ ల వివాహం జరిగింది. జూబ్లీ హిల్స్ లోని నాగార్జున అక్కినేని హౌస్ లో పెళ్లి వేడుక జరిగింది. మెగాస్టార్ చిరంజీవి సురేఖ దంపతులు, రామ్ చరణ్ ఉపాసన దంపతులు, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తదితరులు హాజరయ్యారు. జూన్ 8 ఆదివారం అన్నపూర్ణ స్టూడియో లో రిసెప్షన్ జరగనుంది. రిసెప్షన్ కు టాలీవుడ్ టాప్ స్టార్స్, బడా రాజకీయ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు హాజరు కానున్నారు. ఆదివారం జరిగే రిసెప్షన్ ను అక్కినేని ఫ్యామిలీ భారీ లెవల్ లో నిర్వహిస్తోంది.

## మాగంటి కుటుంబానికి అండగా శైలిమ

హైదరాబాద్

హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు అండగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబం నిలబడింది. కేటీఆర్ అమెరికాలో ఉండటంతో నిన్నటి నుంచి ఆసుపత్రిలోనే ఉంటూ మాగంటి కుటుంబ సభ్యులకు కేటీఆర్ సతీమణి శైలిమ చేదోడువాదోడుగా నిలిచారు. గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఛాతినొప్పితో ఇంట్లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ స్పృహ కోల్పోయి పడిపోయారు. హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రికి హుటాహుటిన తరలించి చికిత్స అందిస్తున్ఆరు. శైలిమ ఎప్పటికప్పుడు మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిని, చికిత్స వివరాలను కేటీఆర్ కు తెలియజేస్తున్నారు

# కేసీఆర్ ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమే

**-రైతును రాజుగా చేసే దిశగా గత సర్కార్ కృషి**

**-ఆయిల్ ఫాం ఫలాలతో రైతుల ఆర్థికాభివృద్ధి**

**-కాంగ్రెస్ పాలనలో ఆకాశం వైపు చూస్తున్న రైతులు**

**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మంథని

ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన రైతుల బాగు కోసమేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో గత బీఆర్ఎస్ సర్కార్‌లో ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతు సాగు చేసిన ఆయిల్ ఫాం తొలి పంట దిగుబడిని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలోచన చేశారని ఆయన గుర్తు చేశారు. మొట్టమొదటగా 24గంటల విద్యుత్, రెండో విడతగా నీళ్లు ఇచ్చిన కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పెట్టుబడి సాయం అందించారని ఆయన తెలిపారు. ఒకే పంటకు పరిమితమైన రైతులు సరైన దిగుబడి రాక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, పంట సాగు విధానంలో మార్పు వస్తే బాగుంటుందనే గొప్పగా ఆలోచన చేశారన్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి ఆయిల్ ఫాం సాగుకు ప్రోత్సాహం అందించారని ఆయన గుర్తు చేశారు. జిల్లాలోని ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌కు చెందిన నాంసాని సమ్మయ్య ముందుకు వచ్చి ఆయిల్ ఫాం పంట సాగు చేశారని, మూడేళ్ల తర్వాత పంట చేతికి వచ్చిందన్నారు. ఈ పంట 35 ఏండ్ల వరకు దిగుబడి ఇస్తూనే ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారని అన్నారు.కేసీఆర్ ఆలోచనలు ఎంత గొప్పగా ఉంటాయో...ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన చేసిండో అర్థం అవుతుందన్నారు. అయితే ఈనాడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో రైతులు మళ్లీ ఆకాశం వైపు చూసే పరిస్థితులు నెలకొన్నాయని, కరెంటు నీళ్లు అందడం లేదని, కనీసం పెట్టుబడి సాయం కూడా ఇవ్వకపోవడం అనేక విధాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పులు చేసి సాగు చేసిన పంటను అమ్ముకోవడానికి నానా తంటాలు పడాల్సి వస్తుందని, కనీసం పంట కొనేవాళ్లు కరువయ్యారని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రతి ఆలోచన రైతులకు మేలు చేశారని, అలాగే తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లాయని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓయో రూమ్ గా మారిన వరంగల్ మున్సిపల్ కార్యాలయం మహిళతో ఉద్యోగి రాసలీలలు

వరంగల్

ప్రభుత్వ కార్యాలయాలు అసాంఘీక కార్యకలాపాలకు, రాసలీలలకు అడ్డాగా మారుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులే ఓయో రూమ్ ప్రభుత్వ ఆఫీసులను మార్చేస్తున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి ఒకరు విధుల్లో ఉండగానే తోటి మహిళా ఉద్యోగికి లిప్ కిస్ ఇచ్చారు. ఇది కాస్తా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో వారిని మందలించారు.

# మాగంటిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

గచ్చిబౌలి

ఏఐజీ హాస్పిటల్ లో జూబ్లీహిల్స్ ఎంఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు.

శ్రీధర్ బాబు మాట్లాడుతూ మాగంటి ఐసీయూ లో చికిత్స పొందుతున్నారు. నిన్నటి తో పోలిస్తే ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎలాంటి మెరుగైన చికిత్స అందించాలన్న ప్రభుత్వం తరపున సిద్ధం గా వున్నాం. ఎంఆర్ఐ స్కాన్ అవన్నీ చేయాల్సివుంది. డాక్టర్లతో మాట్లాడాను. త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.

# దంపతుల దారుణ హత్య

రంగారెడ్డి

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి బుద్వేలు జనచైతన్య వెంచర్ లో డబుల్ మర్డర్ జరిగింది. అబ్రిజ్ రెసిడెన్సీ అపార్ట్ మెంట్ 5వ అంతస్తులో ఉన్న షేక్ అబ్దుల్లా(70) , రిజ్వానా (65) దంపతులను దుండగులు హత్యచేసారు. కత్తులతో దాడి చేసి హతమార్చారు. దంపతులు రక్తం మడుగులో పడివున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్లూస్ రంగం లోకి దింపి ఆధారాలు స్వీకరిస్తున్నారు. ఫ్లాట్ లో దంపతులిద్దరు ఉన్నట్టు గుర్తించారు. దొంగతనానికి వచ్చి డబ్బుల కోసం హత్య చేశారా , లేక మరేదైనా కారణమా అన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

# సూట్ కేసులో మహిల మృతదేహం కేసును ఛేదించిన పోలీసులు

మేడ్చల్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధి,విజయ దుర్గా కాలని పక్కన నిర్మానుష్య ప్రాంతంలో కలకలం రేపిన ట్రావెల్ బ్యాగ్లో యువతి మృతదేహం కేసును పోలీసులు ఛేదించారు.సీసీ కెమెరాల ఆధారంగా నేపాల్కు చెందిన విజయ్ తోపా(30)ను అదుపులోకి తీసుకున్నారు. బ్యాగ్ లో ఉన్న మృతదేహం మహిళ తారా బెహరా(33)ది గా గుర్తించారు. విచారణలో 2 నెలల క్రితం నేపాల్ నుండి ఇద్దరు పిల్లల తల్లి తారాబెహరా తో అక్రమ సంబంధం పెట్టుకుని నిందితుడు హైదరాబాద్ కు తీసుకొచ్చాడు.

# రాజాసింగ్ దారెటు

హైదరాబాద్, జూన్ 6,



రాజాసింగ్. కట్టర్ హిందూ. 2018లో తెలంగాణలో బీజేపీ గెలిచిన ఒకే ఒక్క సీటు ఆయనదే. తెలంగాణలోనే కాదు..నార్త్ స్టేట్స్‌లో రాజాసింగ్‌కు ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. అలాంటి రాజాసింగ్ ఇప్పుడు తెలంగాణ బీజేపీలో కాక రేపుతున్నారు. ధిక్కార స్వరం వినిపిస్తూ..ఏకంగా స్టేట్ లీడర్లను టార్గెట్ చేస్తున్నారు. ఎప్పటికప్పుడు తన అసంతృప్తిని తెలియజేస్తూ..రాష్ట్ర నాయకత్వం నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వస్తున్నారు. పాత సామాన్లను బయటకు పంపితే పార్టీ బాగుపడుతుందని డా.లక్ష్మణ్, కిషన్‌రెడ్డి లాంటి నాయకులపై ఇన్‌డైరెక్ట్ కామెంట్స్ చేసి చర్చకు దారి తీశారు రాజాసింగ్.హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ, ఎంపీ అభ్యర్థిగా మాధవీలత సెలక్షన్, గోల్కొండ జిల్లా అధ్యక్ష పోస్ట్ విషయంలో..ఇలా అడపా దడపా రాష్ట్ర నాయకులపై రాజాసింగ్ తన గళం వినిపిస్తూ వస్తున్నారు. కానీ ఎమ్మెల్సీ కవిత కామెంట్స్ కరెక్టే అన్నట్లుగా..రాజాసింగ్ స్పందించిన తీరే పెద్ద చర్చకు దారితీసిందిబీజేపీలో విలీనం చేసేందుకు బీఆర్ఎస్ సిద్ధమైందని కామెంట్స్ చేసి ఎమ్మెల్యే కవిత కారు పార్టీలో కలకలం సృష్టించారు. తమ పార్టీ నేతలు మంచి ప్యాకేజీ ఇస్తే దేనికైనా సిద్ధపడుతారంటూ రాజాసింగ్ బీజేపీలో రచ్చకు తెరలేపారు. అయితే రాజాసింగ్ వ్యాఖ్యలపై కొందరు బీజేపీ కార్యకర్తలు మండిపడుతున్నారట. రాజాసింగ్ లైన్ దాటుతున్నారని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారట. రాజాసింగ్‌పై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ కూడా చేస్తున్నారట. ఈ వ్యవహారంపై ఆగ్రహంతో ఉన్న రాజాసింగ్..సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన క్యాడర్‌పై కాకుండా వారి వెనకున్న నాయకుల టార్గెట్‌గా అటాక్ షురూ చేశారట.ఈ విషయాలన్నీ నిశితంగా గమనిస్తున్న జాతీయ నాయకత్వం రాజాసింగ్‌కు నోటీసులు ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. మూడు, నాలుగు సార్లు, గెలిచినంత మాత్రన వారు ఏది మాట్లాడినా సాగుతుందని అనుకోవద్దని అవసరం అనుకుంటే చర్యలకు సిద్ధం కావాల్సి ఉంటుందని..ఇటీవల జరిగిన వర్క్ షాప్‌లో బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ హెచ్చరించారు.ఈ క్రమంలోనే రాజాసింగ్‌కు నోటీసులు ఇస్తారన్న దానిపై పార్టీ ఆఫీస్‌లో చర్చ జరుగుతుంది. నోటీసులు ఇస్తారన్న మ్యాటర్ లీక్ కావడంతో గోషామాల్ ఎమ్మెల్యే స్వరం పెంచారు. తనకు నోటీసులు ఇవ్వడం కాదు దమ్ముంటే సస్పెండ్ చేయాలని సవాల్ చేస్తున్నారు. తాను బయటికి వెళ్లే ముందు అందరి బండారాన్ని బయటపెడతానని హెచ్చరిస్తున్నారు.అయితే రాజాసింగ్ కామెంట్స్..అందుకు బీజేపీ నేతల నో రియాక్షన్ చూస్తుంటే.. అసలు ఏం జరుగుతుందో పార్టీ క్యాడర్, లీడర్లకు అర్థం కావడం లేదట. బీజేపీని రాజాసింగ్ టార్గెట్ చేస్తున్నారా? లేక రాజాసింగ్‌నే రాష్ట్ర పార్టీ నేతలు టార్గెట్ చేస్తున్నారా అనేది అర్థం కావడం లేదట. బండి సంజయ్‌తో పాటు పలువురు నేతలు తనతో బానే ఉంటూ..కిషన్‌రెడ్డితో కలిసి తనపై కుట్ర చేస్తున్నారని భావిస్తున్నారట రాజాసింగ్. అందుకే అందరినీ టార్గెట్ చేసన్తా..రాజాసింగ్ అటాకింగ్ స్టార్ట్ చేశారని అంటున్నారు.2014లో పార్టీలో చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నానని..అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుని గోసేవ చేసుకుంటున్నానని చెప్తున్నారట రాజాసింగ్. తెలంగాణలో బీజేపీ ఎప్పుడో అధికారంలోకి రావాలని, కానీ రిటైరైన వ్యక్తులు పార్టీలో ఉంటే ఎప్పటికీ బీజేపీ అధికారంలోకి రాదంటున్నారాయన. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ సీఎంతో కొందరు బీజేపీ నేతలు రహస్యంగా భేటీ అవుతున్నారని ఆరోపించారు.ఇప్పటికే 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజాసింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత జాతీయ నాయకత్వం ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేసింది. ఇప్పుడు మరోసారి ఆయనపై చర్యలు తీసుకుంటారా అన్నది సస్పెన్స్‌గా మారింది. కమలం పార్టీకి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న రాజాసింగ్ వెనుక ఎవరున్నారనేది హాట్ టాపిక్‌గా అవుతోంది. రాష్ట్రానికి చెందిన కొందరు నేతల సపోర్ట్‌తోనే రాజాసింగ్ ధిక్కార స్వరం వినిపిస్తున్నారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

# నేతన్నకు భరోసా

కరీంనగర్, జూన్ 6,

తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త స్కీమ్ అమలుకు సిద్ధమైంది. చేనేత కార్మికులకు అండగా నిలిచేందుకు 'నేతన్నకు భరోసా' పథకాన్ని అమలు చేయనుంది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను తాజాగా విడుదల చేసింది.ఈ స్కీమ్ అమలు కోసం 48.00 కోట్లను ప్రభుత్వం కేటాయించింది. సంవత్సరానికి 2 విడతలుగా నేత మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం అందనుంది. ఈ స్కీమ్ కింద 40 వేల మంది కార్మికులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది. ఈ స్కీమ్ కు సంబంధించి వివరాలను రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.నేత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే తెలంగాణ నేతన్నకు భరోసా పథకాన్ని తీసుకువచ్చామని చెప్పారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జూన్ 2వ తేదీన జారీ చేయడం జరిగిందని వెల్లడించారు. ఇందుకోసం రూ.48.00 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు తెలిపారు.

మార్గదర్శకాలివే:

ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు మరియు అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం అందిస్తారు.

గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ.18,000 మరియు అనుబంధ కార్మికులకు రూ.6,000 అందించడం జరుగుతుంది.

ఈ స్కీమ్ కింద దాదాపు 40,000 మంది చేనేత మరియు అనుబంధ కార్మికులు లబ్ధి పొందుతారని మంత్రి తుమ్మల అభిప్రాయపడ్డారు.

చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేయబడిన యూనిక్ లోగోను జతచేయడం జరుగుతుందని వివరించారు. తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను మరియు నేత కార్మికుని వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చన్నారు.

ఈ పథకం నేత మరియు అనుబంధ కార్మికులందరికీ వర్తిస్తుంది.

18 సంవత్సరాలు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు మరియు ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులవుతారు.

జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత మరియు అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకాన్ని జమ చేస్తారు.

సంవత్సరానికి రెండు విడతలుగా (ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మరియు అక్టోబర్ నుండి మార్చి) నేత కార్మికునికి రూ.9,000, అనుబంధ కార్మికునికి రూ.3,000 జమ చేస్తారు.

మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయనివారు, రెండో విడతలో పూర్తి చేసినట్లైతే? మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో అందిస్తారని మంత్రి తుమ్మల వివరించారు.

# మత్తుపై పోలీస్ నిఘా డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం

## గంజాయి ఇతర డ్రగ్స్‌ను సమష్టి కృషితో పారద్రోలుదాం

గుంటూరు

మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహనలో భాగంగా శుక్రవారం గుంటూరు బీఆర్ స్టేడియం నుండి హాఫ్ మారథాన్ కార్యక్రమం గుంటూరు ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈస్ట్ డీఎస్పీ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లో గంజాయి, డ్రగ్స్ సమాచారాన్ని 1972 నెంబరుకు తెలియజేయాలి. వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. తూర్పు సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనిఅ అన్నారు.ఈ కార్యక్రమంలో ఓల్డ్ గుంటూరు సి.ఐ వెంకట ప్రసాద్, ఓల్డ్ గుంటూరు ఎస్ఐ ప్రసాద్, రెహమాన్,వెంకటేశ్వర్లు ప్రజలు పాల్గొని డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

# శాంతియుతంగా పండుగలు జరుపుకుందాం

ఏలూరు

జూన్ 7 న జరగనున్న బక్రీదు పండుగను శాంతియుతంగా పండుగలు జరుపుకుందామని ఏలూరు డీఎస్పీ డి. శ్రావణ్ కుమార్ అన్నారు.వచ్చే జూన్ 7 న జరగనున్న బక్రీదు పండుగ సందర్భంగా ప్రజల మధ్య శాంతి, సోదర భావాన్ని పెంపొందించేందుకు మరియు అవాంఛనీయ సంఘటనలను నివారించేందుకు విశ్వ హిందూ పెద్దలు, పీస్ కమిటీ సభ్యులు, మరియు వివిధ మతాల సామాజిక ప్రముఖులతో సమావేశం ను ఏలూరు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయములో నిర్వహించారు.

ఈ సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ కుల, మత, భాష అనే భేదాలు లేకుండా సోదర భావంతో జీవించాలి. పండుగలు శాంతియుత వాతావరణంలో, పరస్పర గౌరవంతో జరుపుకోవాలి," అన్నారు. సోషల్ మీడియా వేదికగా వచ్చే వదంతులను నమ్మరాదు. వాటిని షేర్ చేసే ముందు ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ఏదైనా అనుమానాస్పద సమాచారాన్ని డయల్ 112 ద్వారా లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు వెంటనే తెలియ చేయాలి. వదంతులు లేదా పుకార్లను నిర్బంధించాల్సిన బాధ్యత మత పెద్దలదే. వారు ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

# డ్రోన్ కెమెరాలతో నైట్ బీట్ నేరాల నియంత్రణ, చోరీల కట్టడికి వేగంగా అడుగులు

మంగళగిరినేరాల నియంత్రణ, అసాంఘిక శక్తులను అణచివేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు మంగళగిరి పట్టణ పోలీసులు. సీఐ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో డ్రోన్ కెమెరాలతో గురువారం రాత్రి పోలీసులు నైట్ బీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెయిన్ బజార్, గాలిగోపురం సెంటర్, టిడ్కో గృహ సముదాయం, రాజీవ్ గృహకల్ప ఏరియా, రత్నాల చెరువు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ తదితర ప్రాంతాల్లో సిఐ వినోద్ కుమార్ స్వయంగా డ్రోన్ కెమెరాల సాయంతో బీట్ నిర్వహించారు. డ్రోన్ కెమెరాలను ఎగుర వేసి అనుమానిత వ్యక్తులను గుర్తించి విచారించారు. ఈ సందర్భంగా సిఐ వినోద్ కుమార్ మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని డ్రోన్ కెమెరాల ద్వారా గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ప్రతి రోజు రాత్రి కొనసాగుతుందని తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించినా, సైలెన్సర్లు తీసేసి పెద్ద, పెద్ద శబ్దాలతో వాహనాలు నడుపుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేసినా అటువంటి వారిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చోరీలకు యత్నించినా వెంటనే గుర్తించే సాంకేతిక వ్యవస్థ అందుబాటులో ఉందని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఆదేశించారు.శివారు ప్రాంతాల్లో పోలీసుల పటిష్ట నిఘా ఉందని తెలిపారు. రోడ్లపై నైట్ బర్త్ డే పార్టీల పేరుతో హడావుడి చేస్తే ఊరుకోబోమని తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోళ్లలో మంథని పీఏసిఎస్ రికార్డ్ బ్రేక్

**-జిల్లాలోనే గత ఐదేళ్లలో మంథని పీఏసిఎస్ అత్యధికంగా ధాన్యం కొనుగోళ్లు**

**-ఈసారి 4.26లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ**

**-అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి**

**-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని

వరి ధాన్యం కొనుగోలులో మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెద్దపల్లి జిల్లాలోనే రికార్డ్ స్థాయి ధాన్యం కొనుగోళ్లు జరిపి పాత రికార్డులు బ్రేక్ చేసి సరికొత్త రికార్డు నెలకొల్పింది. జిల్లాలోనే మంథని పీఏసిఎస్ అధికంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తూ గత ఐదేళ్లలో అత్యధిక స్థాయిలో కొనుగోళ్లు జరుపుతూ వస్తోంది. ఈసారి మంథని పీఏసిఎస్ 4లక్షల 26వేల 860 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించి సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఈ సందర్భంగా శుక్రవారం మంథని సహకార సంఘం కార్యాలయంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులను దళారుల భారి నుంచి ధగా పడకుండా కాపాడేందుకు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో సహకార సంఘాల ద్వారా ఊరూరా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా సహకార సంఘాల పటిష్ట అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని అన్నారు. అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామగ్రామానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరూ ఇప్పించి రైతుల ముంగిట్లోనే కల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈసారి పక్కా ప్రణాళిక తో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళు జరిపామని అన్నారు. రైస్ మిల్లర్లు గతంలో క్వింటాళ్ కు రెండు మూడు కిలోల ధాన్యం కోత విధించేవారని, ఈసారి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మిల్లర్లు ధాన్యంలో ఒక్క గింజ కూడా కోత విధించకుండా చూశామన్నారు. అందరిని సమన్వయం చేసుకుంటూ ఈసారి ప్రశాంతంగా కొనుగోళ్లు జరిపామన్నారు. ఈ రబీ సీజన్ లో సంఘం పరిధిలో నిర్వహిస్తున్న (35) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా గత ఐదు సంవత్సరాల్లో సహకార సంఘం ద్వారా అత్యధికంగా ధాన్యం కొనుగోల్లు జరుపుతూ జిల్లాలో టాప్ లో నిలుస్తున్నామని తెలిపారు. రభీ 2021 సీజన్ లో 32 కేంద్రాలు నిర్వహించి 4414 మంది రైతుల నుంచి 3లక్షల 64వేల031 క్వింటాళ్ళు సేకరించి రూ.68 కోట్ల 70 లక్షల70వేల612 వ్యాపారం చేశామని తెలిపారు. ఖరీఫ్ 2021-22 సీజన్ లో32 కేంద్రాలు 4844 మంది రైతులు 3లక్షల 19వేల879 క్వింటాళ్ళు సేకరించి 62కోట్ల31లక్షల95వేల424 వ్యాపారం చేశామని, రభీ 2022 సీజన్ లో 32 కేంద్రాలు నిర్వహించి 2649 మంది రైతుల నుంచి 1లక్ష 79వేల476 క్వింటాళ్ళు సేకరించి 35కోట్ల17లక్షల40వేల816 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2022-23 సీజన్ లో34 కేంద్రాలు 5009 మంది రైతులు 3లక్షల 48వేల044 క్వింటాళ్ళు సేకరించి 71కోట్ల34లక్షల11వేల740 వ్యాపారం చేశామని, రభీ 2023 సీజన్ లో 33 కేంద్రాలు నిర్వహించి 3820 మంది రైతుల నుంచి 3లక్షల 63వేల360 క్వింటాళ్ళు సేకరించి 74కోట్ల28లక్షల80వేల560 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2023-24 సీజన్ లో33 కేంద్రాలు 3117 మంది రైతులు నుంచి2లక్షల 28వేల932 క్వింటాళ్ళు సేకరించి 46కోట్ల97లక్షల17వేల232 వ్యాపారం చేశామని, రభీ 2024 సీజన్ లో 37 కేంద్రాలు నిర్వహించి 5109 మంది రైతుల నుంచి 3లక్షల 68వేల248 క్వింటాళ్ళు సేకరించి, 75కోట్ల40లక్షల55వేల408 వ్యాపారం చేశామని, ఖరీఫ్ 2024-25 సీజన్ లో35 కేంద్రాలు నిర్వహించి5216 మంది రైతులు నుంచి 3లక్షల 69వేల823 క్వింటాళ్ళు సేకరించి 85కోట్ల13లక్షల19వేల511 వ్యాపారం చేశామని, ఈ రభీ 2025 సీజన్ లో 35కేంద్రాలు నిర్వహించి 5148 మంది రైతుల నుంచి 4లక్షల 26వేల860 క్వింటాళ్ళు సేకరించి రూ.98కోట్ల46లక్షల11వేల472 వ్యాపారం చేశామని తెలిపారు. ఈ రభీ సీజన్ లో విజయవంతంగా కొనుగోళ్లు జరిగేలా సహకరించిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పౌర సరఫరాల శాఖ డిఎం, డిసిఎస్ఓ, జిల్లా మార్కెటింగ్ అధికారి, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి.నరేష్, రెవెన్యూ, వ్యవసాయ, పోలీసు శాఖ అధికారులు, సంఘ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా ఆగేనా

ఖమ్మం, జూన్ 6,

అనుమతుల్లేకుండా ఒకరు.. అనుమతుల పే రుతో మరికొందరు పట్టపగలే సహజవనరులను దోచుకుంటున్నారు. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా బూర్గంపాడు మండలంలో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. బూర్గంపాడు మండలంలో ప్రవహించే గోదావరి,కిన్నెరసాని వాగు నుంచి నిర్విరామంగా ఇసుక దోపిడీ జరుగుతోంది.ఈ గోదావరి, కిన్నెరసాని వాగుల నుంచి మండలంలోని పలు ప్రాంతాలకు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పెద్ద ఎత్తున అక్రమంగా తరలిస్తున్నారు. కొన్ని రోజులుగా ఇసుక దందా మూ డు 'పువ్వులు.. ఆరు కాయలు'గా సాగుతోం ది.అధికార పార్టీకి చెందిన నాయకులే యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా మొదలు పెట్టారనే ఆరోపణలు ఉన్నాయి. గోదావరి, కిన్నెరసాని వాగు నుంచి పెద్ద ఎత్తున ఇసుక అక్రమంగా రవాణా జరుగుతున్నా అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, మండల,గ్రామ స్థాయిలోని కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా ఇసుక రవాణాలో భాగస్వాములవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బూ ర్గంపాడు మండలంలో ఇసుక అక్ర మ రవాణాను ప్రశ్నించిన వారిపై అధికార పార్టీ నాయకుల నుంచి బెదిరింపులు వస్తున్నట్లు సమాచారం. పర్మిషన్ లేకున్నా ఇసుక ను తరలిస్తున్నారని ప్రశ్నిస్తే, అధికారుల అం డదండలు ఉన్నాయని, ఇష్టం ఉన్నచోట చెప్పుకోండి అంటూ ఎదురు దాడికి దిగుతు న్న సందర్భాలు ఉన్నాయని ఆయా గ్రామా ల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇంత జరుగుతున్నా మైనింగ్,రెవెన్యూ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడలేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పట్టపగలే అతివే గంతో ట్రాక్టర్లు రోడ్లపై ప్రయాణిస్తుంటే ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇసుక దం దాకు అధికారులు సహకరిస్తున్నారని ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు.బూర్గంపాడు మండలంలోని కిన్నెరసాని వాగు ఆనుకుని ప్రవహించే ఉప్పసాక,పినపాక పట్టి నగర్, బుడ్డగూడెం,సోంపల్లి, గోదావరి పరీవాహక ప్రాంతాలైనా ఇరవెండి,సారపాక, తాళ్ళగొమ్మూరు, రెడ్డిపాలెం గొమ్మూ రు గ్రామాల నుంచి కూడా పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతోంది.పోలీసులు,అధికారులు ఎవరైనా అడిగితే తెచ్చుకున్న అనుమతులు చూపుతున్నారు. అనుమతులు పొందిన ట్రాక్టర్ల ద్వారా ఇసుకను ఉదయం 9:30 గంటల నుంచి సా యంత్రం 5:30 గంటల వరకే రవాణా చేయాల్సి ఉంది. కానీ ఉదయం 7 గంటల నుంచే రవాణా మొదలవుతోంది. ఎన్ని ట్రాక్టర్లు తీసుకెళ్తున్నారు? ఎక్కడికి చేరవేస్తున్నారన్న దీనిపై అధికారుల నిఘా కరవైంది.దీంతో అక్రమార్కులకు అడ్డు లేకుండా పోయింది. అనుమతుల పేరుతో టిప్పర్లలో ఇసుక రవాణా ఒక ఎత్తయితే.. ఎలాంటి అనుమతులు లేకుండానే వాగుల్లో ట్రాక్టర్లతో ఇసుక తరలించడం మరో ఎత్తు. రాత్రి వేళల్లో ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు.ఎవరైనా అక్రమ రవాణాపై ఫిర్యాదు చేసిన అధికారులు, పోలీసులు చూసీచూడన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక రవాణాపై నిఘా పెంచాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.మండలంలో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శిరీష అన్నారు. పలు అభివృద్ధి పనుల నిమిత్తం ఇసుక కూపన్లు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు.వాగుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పై జీవో ఇయ్యాలి

## ఎంపీ ఆర్. కృష్ణయ్య..!

హైదరాబాద్ , జూన్ 6,

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు.

విద్యానగర్ బీసీ భవన్ లో నీల వెంకటేశ్, రాజేందర్ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన 14 బీసీ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ. బీసీ రిజర్వేషన్లు పెంచే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ఫైరయ్యారు. ఒకవైపు రిజర్వేషన్లు పెంచుతామని, మరోవైపు పార్టీపరంగా 42 శాతం టికెట్లు ఇస్తామని వివాదాస్పద ప్రకటనలు చేస్తున్నారన్నారు. పార్టీ పరంగా టికెట్లు తమకు అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. తమకు జరుగుతున్న అన్యాయాలపై బీసీలు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.12 నెలల కింద జరగాల్సిన ఎన్నికలు బీసీ రిజర్వేషన్లు అంశంపై వాయిదా మీద వాయిదా వేస్తూ జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు.

అసెంబ్లీలో చట్టం చేసినా ఇప్పటివరకు రిజర్వేజన్ల అమలు కాలేదని, రాష్ట్రానికి రాజ్యాంగపరంగా రిజర్వేషన్లు పెంచే అధికారం ఉన్నప్పటికీ సీఎం రేవంత్రెడ్డి కేంద్రంపై నెట్టి తప్పించుకోవడానికి చూస్తున్నారని ఆరోపించారు. అలాగే ప్రతిపక్ష రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ కార్యదర్శి వడ్డేపల్లి హనుమంతు, జి. అనంతయ్య, రామ్మూర్తి, మోదీ రాందేవ్, మణికంఠ, నిమ్మల వీరన్న పాల్గొన్నారు.

==================================బీబీ

# పెద్ద ధన్వాడలో ఏం జరుగుతోంది

మహబూబ్ నగర్ జూన్ 6, )

జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్దధన్వాడ ప్రజలు మరోసారి భగ్గుమన్నారు. వ్యతిరేకిస్తున్నా ఇథనాల్ పరిశ్రమ పెట్టేందుకు ప్రయత్నించడాన్ని అడ్డుకున్నారు. ఆ సంస్థ కార్యకలాపాలు చేపట్టడంపై భగ్గుమంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 10 గ్రామాల ప్రజలు తిరుగుబాటుతో మరోసారి ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యవహారం చర్చనీయాంశమైంది.

పెద్దధన్వాడ వద్ద ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ రాజోలి మండలంలోని పది గ్రామాల ప్రజలు ధర్నాలు చేస్తున్నారు. ఏడాది కాలంగా చేపడుతున్న ఆందోళనలు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. ఇన్ని రోజులు ఎలాంటి హడావుడి లేకపోయినా ప్రజలు మాత్రం ఆందోళన బాట వీడలేదు. ఫ్యాక్టరీ పూర్తిగా తరిమివేసే వరకు తగ్గేదేలే అన్నట్టు భీష్మించారు. కానీ బుధవారం నాడు ఒక్కసారిగా పరిశ్రమకు చెందిన వ్యక్తుల రావడంతో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. కంపెనీకి చెందిన సామగ్రిని ధ్వంసం చేశారు. గాయత్రి కంపెనీ పెద్దధన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు చేసింది. ప్రభుత్వ అనుమతితో గత అక్టోబర్‌లో పనులు చేపట్టేందుకు యత్నించింది. అప్పట్లోనే దీన్ని ఆ ప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రాణాలు తీసే పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని నినాదాలు చేశారు. అక్కడి నుంచి తరలించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు.ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ధర్నాలు, ఆందోళనలు చేస్తూ వినతి పత్రాలు ఇస్తున్నా ప్రభుత్వం నుంచి, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో జనవరిలో రిలే దీక్షలు చేశారు. ఆందోళన తీవ్రతరం అవుతున్న టైంలో ప్రభుత్వం స్పందించింది. కాంగ్రెస్ లీడర్లు ప్రజలతో వెళ్లి చర్చించారు. జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఈ చర్చలు జరిగాయి. ప్రజల ఆగ్రహాన్ని ఆవేదన గమనించిన ప్రజాప్రతినిధులు, అధికారులు పనులు ఆపుతున్నట్టు ప్రకటించారు. పనులు ఆపడం కాదని ఫ్యాక్టరీయే తరలించాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని అన్నారు.పనులు ఆపిన అధికారులు ఫ్యాక్టరీ తరలింపుపై మాత్రం ఇంత వరకు తేల్చలేదు. కానీ మళ్లీ ఫ్యాక్టరీ పనుల్లో కదలిక వచ్చింది. బుధవారం పరిశ్రమకు చెందిన వ్యక్తులు వచ్చి అక్కడ చర్యలు చేపట్టారు. దీన్ని గ్రహించిన పెద్దధన్వాడ మరోసారి ఆగ్రహంతో ఊగిపోయారు. పనులు ఆపాలంటూ రోడ్డుపై ధర్నాలు చేశారు. కంపెనీకి చెందిన వ్యక్తులను అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. పనులు ఆపేస్తున్నట్టు అధికారులు చెప్పారని ఇప్పుడు ఎలా మొదలు పెడతారని ప్రశ్నించారు. చిన్న పెద్ద అంతా స్పాట్‌కు చేరుకొని పనులు జరగనీయకుండా అడ్డుకున్నారు. ఉద్రిక్తత ఎక్కువ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ధర్నా చేస్తున్న వారిని అక్కడి నుంచి తీసుకెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో తోపులాట చోటు చేసుకుంది. కొందరు కిందపడిపోయారు. వారికి గాయాలు అయ్యాయి. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజలు విధ్వంసానికి దిగారు. పరిశ్రమ సిబ్బంది పనులు చేస్తున్న ప్రాంతంలో ఉన్న సామగ్రిని ధ్వంసం చేశారు. గుడారాలు పీకేశారు. కంటెయినర్‌కు నిప్పుపెట్టారు. జేసీబీ, కార్లు, టిప్పర్ ధ్వంసం చేశారు. పనులు చేయడానికి వచ్చిన కూలీలను తరిమేశారు. పోలీసులు అతికష్టమ్మీద ఆందోళనలను అదుపు చేశారు. నిరసనల్లో విధ్వంసానికి పాల్పడిన వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆందోళనకారులను అరెస్టు చేసిన విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. ఆందోళనకారులను పరామర్శించారు. అయితే తమను పోలీసులతో కాకుండా ఫ్యాక్టరీ సిబ్బందితో వచ్చిన బౌన్సర్‌లు కొట్టారని ఫిర్యాదు చేశారు. దీనిపై ఆయన మండిపడ్డారు. బౌన్సర్లతో ఆందోళనకారులను కొట్టించడం ఏంటని నిలదీశారు. ఆందోళనకారులపై చేయి చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

ఎకరానికి 50 లక్షల డిమాండ్

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రేవంత్ రెడ్డి.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కోసం రూ. 4వేల కోట్లతో ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. అదే నారాయణపేట్-కొడంగల్, ఎత్తిపోతల పథకం. దీన్ని పూర్తి చేసి.. ఈ ప్రాంతంలో1,30,000 ఎకరాలకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్ తాగు, సాగు నీటి అవసరాలను తీర్చడం కోసం ఈప్రాజెక్ట్ నిర్మాణం మొదలు పెట్టారు.ప్రస్తుతం ప్రాజెక్ట్ పనులు ఒక్కొక్కటి పట్టాలెక్కుతున్నాయి.

ఇలా ఉండగా నారయణపేట్-కొడంగల్ ప్రాజెక్ట్ వల్ల భూములు కోల్పోయే రైతులు అధికారులకు షాకిచ్చారు. తమ భూములకు ఎకరానికి రూ.70 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో చేసేదేం లేక అధికారులు వెనుతిరిగారు. రెండు గ్రామాల ప్రజలు ఇలా వ్యతిరేకత వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న కాట్రేపల్లి, ఎర్నాగానిపల్లి రైతులు అధికారులకు షాకిచ్చారు. భూములు ఇచ్చేందుకు అంగీకారం తెలుపుతూ.. అధికారుల ఎదుట సంతకాలు చేసేందుకు వారు నిరాకరించారు. అంతేకాక భూమి కోల్పోతున్న తమకు న్యాయమైన పరిహారం చెల్లించాలని.. అందుకే ఎకరాకు రూ.70 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు భూములు కోల్పోయిన రైతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తేనే భూములిస్తామని వారు స్పష్టం చేశారు. దీంతో చేసేదేం లేక ఆర్డీవో, రెవెన్యూ అధికారులు వెనుదిరిగి వెళ్లిపోయారు.మక్తల్ మండలం, కాట్రేపల్లి గ్రామంలో గురువారం నాడు.. నారాయణపేట ఆర్డీవో ఆధ్వర్యంలో ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా ఆర్డీవో రైతులతో మాట్లాడుతూ.. భూములు కోల్పోయిన రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం.. వారందరికీ పరిహారం అందిస్తామని తెలిపారు. కనుక రైతులు భూసేకరణ సర్వేకు సహకరించాలని.. ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో ప్రభుత్వానికి అండగా నిలబడాలని రైతులను కోరారు.కానీ రైతులు మాత్రం అధికారుల ప్రతిపాదనను తిరస్కరించారు. భూములు కోల్పోతున్న కాట్రేపల్లి గ్రామాన్ని ఆర్అర్ సెంటర్‌గా ప్రకటించాలని కోరారు. అంతేకాక ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులందరికి.. ఒక్కో ఎకరా భూమికి 70 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలానే బాధితుల కుటుంబాల్లో ఒకరికి సర్కార్ కొలువు ఇవ్వాలని అధికారులకు తెలిపారు.రైతులు డిమాండ్లకు అధికారులు అంగీకరించలేదు. దీంతో సమావేశాన్ని ముగించి ఎర్నాగానిపల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడ ప్రజా అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆ గ్రామం రైతులు కూడా ఎకరానికి రూ. 50 లక్షల-రూ. 70 లక్షల పరిహారం డిమాండ్ చేశారు. దీంతో చేసేదేం లేక అధికారులు వెనుదిరిగారు. మరి రైతులు డిమాండ్‌పై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలిఅంటున్నారు.

# మేకిన్ ఇండియాలో మరో అడుగు

హైదరాబాద్, జూన్ 6,

హైదరాబాద్‌కు ప్రతిష్టాత్మకమైన పెట్టుబడి వస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' కింద భారతదేశ రక్షణ తయారీ రంగంలో ఓ కీలక ప్రాజెక్టు హైదరాబాద్ లో ఏర్పాటు కావడానికి రంగం సిద్ధమయింది. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (ుయాఒ), ఫ్రెంచ్ ఏరోస్పేస్ దిగ్గజం డస్సాల్ట్ ఏవియేషన్‌తో నాలుగు కీలకమైన ఉత్పత్తి బదిలీ ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలు రాఫెల్ యుద్ధ విమానాల ఫ్యూజ్‌లేజ్ భాగాలను స్థానికంగా తయారు చేయడానికి అవకాశం కల్పిస్తాయి. ఈ విడి భాగాలు ఇప్పటివరకు ఫ్రాన్స్‌లో మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. భారతదేశంలో ఒక ఖచ్చితమైన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గణనీయమైన పెట్టుబడిని పెడతామని దసాల్ట్ ఏవియేషన్ ప్రకటించింది. ఇది ప్రపంచ ఏరోస్పేస్ సప్లై చైన్‌లో కీలకంగా మారుతుంది. ఈ ఒప్పందంలో భాగంగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక ఫ్యాక్టరీని నిర్మిస్తుంది. ఈ ప్లాంట్ రాఫెల్ యుద్ధ విమానానికి అవసరం అయిన ఫ్యూజ్‌లేజ్ షెల్‌లతో సహా రాఫెల్ జెట్ ప్రధాన ఫ్యూజ్‌లేజ్ విభాగాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ భాగాలు యుద్ధ విమానంలో ప్రధానభాగంగా ఉంటాయి. తేలికైన మన్నికను నిర్ధారిస్తూ, వివిధ వ్యవస్థలను అనుసంధానించే ఫ్రేమ్‌వర్క్‌గా ఈ విడిభాగాలుపనిచేస్తాయి. 2028 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఈ ప్లాంట్ నెలకు రెండు పూర్తి ఫ్యూజ్‌లేజ్ యూనిట్ల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశంలో మా సప్లై చైన్‌ను బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక దశ. భారత రక్షణ పరిశ్రమ రంగంలో కీలకమైన ుయాఒతో సహా మా స్థానిక భాగస్వాముల విస్తరణకు ధన్యవాదాలు" అని దస్సాల్ట్ ప్రకటించింది. హైదరాబాద్ ప్లాంట్ రాఫెల్ విడిభాగాల ఉత్పత్తి రక్షణ రంగ పరిశ్రమల ముఖ చిత్రాన్ని మార్చనుంది. ుయాఒ అఇూ , ఓఆ సుకరణ్ సింగ్ భారతదేశ రక్షణ రంగానికి ఒక మైలురాయిగా ఈ ఒప్పందాన్ని అభివర్ణించారు. "భారతదేశ ఏరోస్పేస్ రక్షణ ఉత్పత్తుల ప్రయాణంలో ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన అడుగు. భారతదేశంలో పూర్తి రాఫెల్ ఫ్యూజ్‌లేజ్ ఉత్పత్తి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సామర్థ్యాలపై పెరుగుతున్న నమ్మకాన్ని, డస్సాల్ట్ ఏవియేషన్‌తో మా సహకారం బలాన్ని నమ్ముతోంది. ప్రపంచ వేదికలకు మద్దతు ఇవ్వగల ఆధునిక, బలమైన ఏరో స్పేస్ తయారీ ఎకో సిస్టమ్‌ను స్థాపించడంలో భారతదేశం సాధించిన అద్భుతమైన పురోగతిని కూడా ఇది ప్రతిబింబిస్తుంది" అని సుకరణ్ సింగ్ ప్రకటించారు.

# పీక్ అవర్స్ లో మిక్సీలు, మోటర్లు వద్దు...

హైదరాబాద్, జూన్ 6,

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.. టీజీఎస్‌పీడీసీఎల్ ఛైర్మన్ ముషారఫ్ ఫరూఖీ విద్యుత్ ఆదా ప్రాముఖ్యతను వివరించారు. ఇది పర్యావరణానికి మేలు చేస్తుందని.. బొగ్గు వాడకం, కార్బన్ ఉద్గారాలు తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఎల్ఈడీ లైట్లు, అన్ ప్లగ్ చేయడం ద్వారా ఫాంటమ్ పవర్ తగ్గించవచ్చన్నారు. ఏసీలను 24-26లీఅలో, బీఈఈ రేటింగ్ ఉపకరణాలను వాడాలని సూచించారు. పీక్ అవర్స్‌లో భారీ విద్యుత్ వాడకం తగ్గించి.. సౌర శక్తిని ప్రోత్సహించాలన్నారు. విద్యుత్ ఆదా వల్ల బిల్లులు తగ్గి, కాలుష్యం తగ్గి, సుస్థిర భవిష్యత్తుకు బాట పడుతుందన్నారు.ప్రస్తుత ఆధునిక యుగంలో విద్యుత్ వినియోగం అనివార్యం. అయితే.. దానిని విచక్షణారహితంగా వాడటం వల్ల పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.. టీజీఎస్‌పీడీసీఎల్ ఛైర్మన్, ఎండీ ముషారఫ్ ఫరూఖీ కీలక సందేశాన్నిచ్చారు. విద్యుత్ ఆదా చేయడం కేవలం బిల్లులు తగ్గించుకోవడం మాత్రమే కాదని, అది పర్యావరణానికి మేలు చేసినట్లేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ విషయంలో దృష్టి సారించి, తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.విద్యుత్ ఉత్పత్తికి ప్రధానంగా బొగ్గు వినియోగిస్తుంటాం. విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా బొగ్గు వాడకం తగ్గి, తద్వారా వాతావరణంలోకి వెలువడే కార్బన్ ఉద్గారాల విడుదల గణనీయంగా తగ్గుతుంది. ఇది వాతావరణ మార్పులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.సాంప్రదాయ బల్బుల స్థానంలో ఎల్ఈడీ లైట్లను వాడాలని ముషారఫ్ ఫరూఖీ సూచించారు. ఎల్ఈడీలు 75 నుంచి 80 శాతం వరకు తక్కువ విద్యుత్తును వినియోగించుకుంటాయని తెలిపారు. మొబైల్ ఛార్జర్‌లు, టీవీలు, మైక్రోవేవ్‌లు, ఇస్త్రీ పెట్టెలు, వాషింగ్ మెషీన్లు, కంప్యూటర్లు వంటి విద్యుత్ ఉపకరణాలు ఉపయోగంలో లేనప్పుడు వాటిని అన్ ప్లగ్ చేయాలని సూచించారు. ఎందుకంటే.. ప్లగ్‌లు పెట్టి ఆన్‌లో ఉంచితే విద్యుత్ ప్రవాహం కొనసాగుతుందని.. దీన్నే 'ఫాంటమ్ పవర్' లేదా 'వ్యాంపైర్ ఎనర్జీ' అని అంటారని వివరించారు.ఏసీలను 24 నుంచి 26 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలోనే వాడాలని.. ఇది విద్యుత్ పొదుపుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రిఫ్రిజిరేటర్లు, ఏసీలు, వాషింగ్ మెషీన్లు వంటి గృహోపకరణాలను కొనుగోలు చేసేటప్పుడు ఫైవ్-స్టార్ లేదా హై-స్టార్ రేటింగ్ ఉన్న బీఈఈ (బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ) ఉపకరణాలను ఎంచుకోవాలని సలహా ఇచ్చారు.సంప్రదాయ విద్యుత్ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సోలార్ వాటర్ హీటర్లు లేదా రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరమని అన్నారు. పగటిపూట సహజ కాంతి, గాలి ప్రసరణ (వెంటిలేషన్)ను సరిగ్గా ఉపయోగించుకోవడం ద్వారా లైట్లు, ఫ్యాన్‌ల అవసరం తగ్గుతుందని సూచించారు.

మోటార్లు, మిక్సీలు, గ్రైండర్లు వంటి అధిక విద్యుత్ వినియోగించే ఉపకరణాలను పీక్ అవర్స్‌లో (ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు) వినియోగించొద్దని ఆయన తెలిపారు. ఈ సమయాల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా పూర్తి సామర్థ్యంతో జరగక.. అదనంగా విద్యుత్ అవసరమవుతుందని వివరించారు. మైక్రో ఓవెన్‌ను తరచుగా తెరవొద్దని.. ఒకసారి తెరిస్తే ఓవెన్ నుంచి 250 డిగ్రీల వేడి వృథా అవుతుందని పేర్కొన్నారు. వార్మ్ స్విచ్ ఉన్న రైస్ కుక్కర్‌ను వాడితే 30 శాతం విద్యుత్ ఆదా అవుతుందని సూచించారు.విద్యుత్ ఆదా చేయడం వల్ల వ్యక్తిగతంగా విద్యుత్ బిల్లులు తగ్గుతాయి. తద్వారా కుటుంబ ఆర్థిక భారం తగ్గుతుంది. సామూహికంగా చూస్తే.. ఇది జాతీయ ఇంధన భద్రతకు దోహదపడుతుంది. విద్యుత్ ఉత్పత్తికి వాడే బొగ్గు తగ్గుతుంది కాబట్టి.. పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది. వాతావరణంలో కార్బన్ డయాక్సైడ్ తగ్గడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఇది సుస్థిర అభివృద్ధికి.. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి మార్గం సుగమం చేస్తుంది. ప్రతి చిన్న పొదుపు కూడా ఒక పెద్ద మార్పునకు నాంది పలుకుతుందని గుర్తుంచుకోవాలి

# ఓడినా గెలిచినా అందరూ కలిసి పద్మశాలి సమాజ అభివృద్ధి కోసం పని చేయాలి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేటపద్మశాలి సంఘ భవనం త్వరలో పూర్తి చేసుకుందాం నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయిపద్మశాలి సంఘంలో అత్యంత పేదలను ఆదుకుందాం.త్వరలోనే ఆలయ పనులను పూర్తి చేసుకుందాంధ్వంసం అవుతున్న కులవృత్తులను కాపాడుకుందాం.సొసైటీలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకొని పద్మశాలి సంఘ సొసైటీలను మరింత అభివృద్ధి చేద్దాంకష్టాలున్నా సరే పిల్లల్ని బాగా చదివించాలి. కేవలం చదువు మాత్రమే పేదరికాన్ని దూరం చేస్తుంది.పద్మశాలి సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి హరీష్ రావుఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.అసెంబ్లీ ఎలక్షన్ అంత పోటాపోటీగా పద్మశాలి సమాజం కార్యవర్గ ఎన్నిక జరిగింది.ఎన్నికలు అయిపోయేంత వరకే పోటీ. ఎన్నికలు అయిపోయిన తర్వాత పద్మశాలి సమాజమంతా ఒకటే.ఓడిన వాళ్ళు దూరం ఉండకూడదు. గెలిచిన వాళ్ళు ఓడిన వాళ్ళని దూరం పెట్టకూడదు. అందరు కలిసికట్టుగా పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి.కులానికి ఒక సంఘం ఏర్పడిందంటే ఆ కులం అభివృద్ధి కోసం పనిచేస్తుంది.వారిలో ఎవరికైనా సమస్య వచ్చినప్పుడు అందరూ అండగా నిల్చుంటారు.పద్మశాలి సంఘ అభివృద్ధికి నా పూర్తి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయి.పద్మశాలీలకు ఆత్మగౌరవం ఎక్కువ. పేదరికం ఉన్నా కూడా ఆత్మ గౌరవంతో బయట పడకుండా ఉంటారు లోపట బాధపడుతూ ఉంటారు.వృత్తి మీద ఆధారపడి జీవించే పరిస్థితి లేదు. వేరే పని చేసుకుందామంటే అవకాశాలు తక్కువ ఉన్నాయి. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం కష్టంగా మారింది.గతంలో కుల వృత్తులను అభివృద్ధి చేయాలని కృషి చేసాంఈమధ్య పిల్లలు బాగా చదువుకొని పైకి వస్తున్నారు. కాబట్టి ఆ కుటుంబాలు కొంత ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడుతున్నాయి.మీరు మీ పిల్లల చదువు కోసం దృష్టి పెట్టి మంచిగా చదివించాలి.సిద్దిపేటలో పద్మశాలిలకు సామూహిక భవనం కట్టాలని కృషి చేస్తున్నాం. కోటి రూపాయలు ఆర్థిక సాయం ఇప్పటికే అందించాంఅందరం కలిసి ఆ భవనాన్ని పూర్తి చేద్దాం. నా వంతు సహాయం నేను చేస్తాను. భవనాన్ని తొందరగా పూర్తిచేసే ప్రయత్నం చేద్దాం.ఈ కొత్త కార్యవర్గం చేతుల మీదుగానే భవన ప్రారంభత్సవం చేసుకుందాంపద్మశాలి సంఘంలో అత్యంత పేదరికంలో ఉన్నవారికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

# రైతులు ఆదాయాన్ని పెంచుకోవాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హుస్నాబాద్మానవాళి కి కావలిసిన అన్ని పంటలు పండించాలి. మన తాతలు రెండు కిలోల యూరియా వాడితే మనం 150 కిలోల యూరియా వాడుతున్నాం. మన పంటలు ఇతర దేశాలు కోనాలి అంటే వారు టెస్ట్ చేసినప్పుడు అది పనికి వచ్చేలా ఉండాలి. ప్రకృతి సిద్ధంగా సేంద్రీయ ఎరువులతో పంటలు పండించాలి అప్పుడే మన ధాన్యానికి ఎక్కువ డిమాండ్ ఉంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.వ్యవసాయ యూనివర్సిటీ వీసీ కు ,ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, అనుభవం ఉన్న రైతుల ద్వారా మీరు నేర్చుకోండి. మన భూమికి ఏ పంట అవసరం.. ఏ పంట వేస్తే ఆదాయం అధికంగా వస్తుంది అని చూసిన తర్వాత పంటలు వేయాలి.

# తపాలా వినియోగదారులు తమ సమస్యలు మరియు ఫిర్యాదులు

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జూన్ 6:విజయవాడ పోస్టల్ రీజియన్ సరిధిలోని తపాలా సేవలకు సంబంధించి వినియోగదారుల యొక్క ఏర్యాదులు - మరియు సమస్యలు పరిష్కరించు నిమిత్తము తేది 17.06.2025, 12.00 మధ్యాహ్నం శ్రీ డి.యస్.ఐ.ఆర్. మూర్తి (%ఖూూ%), పోస్ట్ మాస్టర్ జనరల్, విజయవాడ రీజియన్, విజయవాడ వారిచే తపాలా అదాలత్ నిర్వహించబడును. తపాలా సేవలకు సంబంధించిన ఫిర్యాదులు మరియు సమస్యలు ఈ అదాలత్ నందు పరిష్కరించబడును.తపాలా వినియోగదారులు తమ సమస్యలు మరియు ఫిర్యాదులు తేది 16-06-2025 లోగా "తపాలా అదాలత్" శీర్షికతో అసిస్టెంట్ డైరక్టర్ (స్టాఫ్), పోస్ట్ మాస్టర్ జనరల్ వారి కార్యాలయం, గాంధీనగర్, విజయవాడ-520003 అను చిరునామాకు పంపవలసినదిగా కోరడమైనది.పిర్యాదు దారులు వ్యక్తిగతంగా కూడా హాజరు కావొచ్చునని పోస్ట్ మాస్టర్ జనరల్ వారు తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

సంగారెడ్డి,భారత శక్తి, ప్రతినిది, జూన్ 6:సంగారెడ్డి పట్టణము లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.భవాని చంద్ర ఆదేశాల ప్రకారం నేడు కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి అదనపు జిల్లా జడ్జి శ్రీమతి కే జయంతి ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ జడ్జి మాట్లాడుతూ పర్యావరణం అంటే మన చుట్టూ ఉండే సహజ వాతావరణన్ని ఇందులో గాలి, నీరు, నేల, వృక్షాలు, జంతువులు, మానవుడిలా అన్ని అంశాలు కలిసి ఉంటాయని పర్యావరణం మనకు జీవనాధారం అని చెప్పొచ్చు ప్రతి జీవిత జీవనానికి అవసరమైన వనరులు ఈ పర్యావరణం ద్వారానే పొందుతారు. ఈ కారణంగా పర్యావరణం ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేకమైన ప్రాధాన్యతను సంపాదించింది ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటారు. ఈరోజు పర్యావరణ పరిరక్షణకు సంబంధించి అవగాహన




పెంచడం కోసం వివిధ దేశాలు సంస్థలు ప్రజల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నయని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని వర్షాకాలంలో మొక్కలు నాటి రాబోయే తరానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన అవసరం మనపై ఉందన్నారు ఇప్పుడున్న పరిస్థితుల్లో అంతరించిపోతున్న అడవులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు మొక్కలను పెంచడంతో స్వచ్ఛమైన గాలి లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నందు మొదటి అదనపు జిల్లా శ్రీమతి కే జయంతి, రెండో అదనపు జిల్లా జడ్జ్ శ్రీ పిపి కృష్ణార్జున , మూడో అదనపు జిల్లా జడ్జి శ్రీమతి సునీత రవీంద్రారెడ్డి, నాలుగో అదనపు జిల్లా జడ్జి శ్రీమతి లావణ్య, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ది విఆర్ తేజో కార్తీక్ , అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి దీప్తి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి అనిత, జూనియర్ సివిల్ జడ్జ్ మొబైల్ కోర్ట్ శ్రీమతి టీ దుర్గా రాణి, బారాసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయవాదులు కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలప్రయోగంతో మాత మార్పిడి హింసాత్మక చర్య:డా. మోహన్ భగవత్

నాగపూర్, ప్రత్యేక ప్రతినిధి, జూన్ 6:బలప్రయోగంతో మాత మార్పిడి హింసాత్మక చర్య బలప్రయోగంతో, ఒత్తిడిని ఉపయోగించి మత మార్పిడి చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, అది హింసాత్మక చర్య అని ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ డా. మోహన్ భగవత్ స్పష్టం చేశారు. నాగ్‌పూర్‌లో జరిగిన కార్యకర్త వికాస్ వర్గ్ ముగింపు కార్యక్రమంలో ప్రసంగిస్తూ "మాత మార్పిడి హింస. ఇష్టానుసారం చేసినప్పుడు మేము దానిని వ్యతిరేకించడం లేదు. కానీ ఆకర్షించడం, బలవంతం చేయడం, ఒత్తిడి చేయడంకు మేము వ్యతిరేకం. వారి పూర్వీకులు తప్పు చేశారని ప్రజలకు చెప్పడం ద్వారా, అది వారిని అవమానించడమే. మేము అలాంటి పద్ధతులకు వ్యతిరేకం" అని ఆయన స్పష్టం చేశారు. "(మత మార్పిడికి వ్యతిరేకంగా పోరాటంలో) మేము మీతో ఉన్నాము" అని భగవత్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన నాయకుడు, కేంద్ర మాజీ మంత్రి అరవింద్ నేతమ్‌ను ఉద్దేశించి చెప్పారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత రాజకీయ వర్గం పరస్పర అవగాహనను చూపించిందని, సమాజం ఐక్యత సందేశాన్ని ఇచ్చిందని డా. భగవత్ సంతోషం వ్యక్తం చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత రాజకీయ వర్గం ప్రదర్శించిన అవగాహన, తరువాత భారతదేశం తీసుకున్న చర్య కొనసాగాలని, శాశ్వత లక్షణంగా మారాలని ఆయన అభిలాషను వ్యక్తం చేశారు. "పహల్గాంలో ఒక క్రూరమైన దాడి జరిగింది. ఉగ్రవాదులు మన దేశంలోకి వచ్చి మన పౌరులను చంపారు. అందరూ విచారంగా, కోపంగా ఉన్నారు. నేరస్థులకు శిక్ష విధించాలని కోరుకున్నారు. నిజంగానే చర్య తీసుకున్నారు" అని ప్రశంసించారు. "ఈ విషయంలో, మన సైన్యం సామర్థ్యం, ధైర్యం మరోసారి ప్రకాశించింది. రక్షణలో పరిశోధన ప్రభావం నిరూపించబడింది. ప్రభుత్వం, పరిపాలన దృఢత్వాన్ని మనమందరం చూశాము. అన్ని రాజకీయ పార్టీల అవగాహన, పరస్పర సహకారాన్ని కూడా మనం చూస్తున్నాము. అన్ని తేడాలను మరచిపోతాము.

ఇది శాశ్వతంగా మారితే, సమస్యలు పాతబడుతున్న కొద్దీ మసకబారితే, అది దేశానికి గొప్ప ఉపశమనం కలిగిస్తుంది" అని సర్ సంఘచాలక్ తెలిపారు. "ఈ దేశభక్తి వాతావరణంలో మనం అన్ని తేడాలు, పోటీలను మరచిపోయినట్లుగా, ఈ ఆదర్శప్రాయమైన ప్రజాస్వామ్య దృశ్యం రాబోయే కాలంలో కూడా కొనసాగాలి. మనమందరం దీనిని కోరుకుంటున్నాము" అని ఆయన చెప్పారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పర్యాటకుల ఊచకోత తర్వాత, ప్రజలు కోపంగా ఉన్నారు. దోషులను శిక్షించాలని కోరుకున్నారని గుర్తు చేశారు. ఆ చర్య తరువాత, భారత సాయుధ దళాలు పాకిస్తాన్, ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని, పొరుగు దేశంలోని వైమానిక స్థావరాలపై ప్రతీకార దాడులలో బాంబు దాడి చేసిన ఆపరేషన్ సిందూర్‌ను పరోక్షంగా ఆయన ప్రస్తావించారు. మే 7-10 తేదీలలో జరిగిన భారత్- పాకిస్తాన్ సైనిక సంఘర్షణను మరోసారి ప్రస్తావిస్తూ, పహల్గామ్ ఉగ్రవాద



దాడి తర్వాత తీసుకున్న చర్యలో దేశ నిర్ణయాధికారుల దృఢ సంకల్పాన్ని అందరూ చూశారని ఆయన పేర్కొన్నారు.పాకిస్తాన్ పేరు చెప్పకుండానే, భగవత్ మాట్లాడుతూ, "భారతదేశంతో ప్రత్యక్ష పోరాటంలో గెలవలేని వారు వెయ్యి కోతలు, పరోక్ష యుద్ధం అనే విధానం ద్వారా మన దేశాన్ని రక్తసిక్తం చేయాలనుకుంటున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో, బ్రిటన్ లొంగిపోతుందని ఆశిస్తూ హిట్లర్ దాదాపు ఒక నెల పాటు లండన్‌పై బాంబు దాడి చేశాడని గుర్తు చేశారు. దీనికి ప్రతిస్పందనగా, ప్రధాన మంత్రి విన్స్టన్ చర్చిల్ దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించి, తరువాత పార్లమెంటుకు ''బ్రిటిష్ వారు సముద్రాలలో,బీచ్‌లలో'' పోరాడతారని చెప్పారు. ఈ ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, సమాజం నిజమైన సింహం అని చర్చిల్ చెప్పారని, దాని తరపున అతను కేవలం గర్జించాడని భగవత్ వ్యాఖ్యానించారు.ఒకరి లాభం కొన్నిసార్లు మరొకరికి నష్టాన్ని కలిగిస్తుందని, వ్యక్తుల మధ్య అవగాహన లేకపోవడం అసంతృప్తికి దారితీస్తుందని సర్ సంఘచాలక్ తెలిపారు. అయితే, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా, ఏ సమూహం లేదా తరగతి మరొకరితో వివాదంలోకి రాకూడదని స్పష్టం చేశారు. ఉద్రేకంతో వ్యవహరించడం, అనవసర వాదనల్లో పాల్గొనడం లేదా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం దేశ ప్రయోజనాలకు మంచిది కాదని ఆయన హెచ్చరించారు. భారతదేశం స్వతంత్రంగా లేని సమయంలో (బ్రిటిష్) పాలకులు విభజనలను ప్రోత్సహించి, విధ్వంసక శక్తులకు మద్దతు ఇచ్చారని, సాధారణ ప్రజలు పోరాటాన్ని చేపట్టేలా బలవంతం చేశారని ఆయన పేర్కొన్నారు. అయితే, నేడు ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం పనిచేస్తుందని చెబుతూ, ఇటువంటప్పుడు దుర్వినియోగ భాష, అతిగా స్పందించకుండా ఉండాలని భగవత్ హితవు చెప్పారు.కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత లాభం కోసం రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తారని పేర్కొన్నారు. "మన మూలాలు విభజనలో కాదు, ఐక్యతలో ఉన్నాయి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు వేర్వేరు భాషలు మాట్లాడవచ్చు, విభిన్న ఆచారాలను అనుసరించవచ్చు, ఐక్యత అన్ని తేడాలకు అతీతంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. భారతీయులలో జాతి భేదాల ఆలోచన బ్రిటిష్ వలస పాలన ద్వారా పెంపొందించబడిన తప్పుడు భావన అని భగవత్ చెప్పారు.

# ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణతోనే పర్యావరణం

## లేని పక్షంలో పెనుముప్పు తప్పదన్న పర్యావరణ వేత్తలు



హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి,జూన్ 06: ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించకపోతే.. పర్యావరణానికి పెనుముప్పు తప్పదని పర్యావరణవేత్తలు హెచ్చరించారు. నాలాల ద్వార ప్లాస్టిక్ వ్యర్థాలు చెరువుల్లోకి చేరి పర్యావరణానికి పెను సవాల్‌గా మారుతున్నాయన్నారు. నాలాలు, చెరువుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు నియంత్రించడానికి ఎవరికి వారు ముందుకు రావాలని కోరారు. మనం వాడే ప్లాస్టిక్ ఎక్కడకు చేరుతోందనే విషయమై ప్రతి ఒక్కరూ ఆలోచించాలని సూచించారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైడ్రా కార్యాలయంలో %-%పొల్యూషన్ ఆఫ్ వాటర్ బాడీస్%-% అనే అంశంపై హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో పలువురు పర్యావరణ వేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మాట్లాడారు. నాలాలు, మురుగు నీటి కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు ఆఖరకు వరదకు అడ్డుగా మారుతున్నాయని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై సూచనలు చేయాలని సదస్సుకు హాజరైన పర్యావరణవేత్తలను హైడ్రా కమిషనర్ కోరారు. ప్లాస్టిక్ నిషేధం.. లేదంటే రీసైక్లింగ్ ను పటిష్టంగా చేయడమే పరిష్కారమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. జీహెచ్ ఎంసీ పరిధిలో రోజుకు 8 వేల టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని.. సరైన నిర్వహణ లేక చెరువులు, నదులు, కుంటలు, వాగులు వ్యర్థాలతో పూడుకుపోతున్నాయని అన్నారు. నగరంలో ఉత్పత్తి అవుతున్న ఈ చెత్తను వేరు చేసి.. ఎరువుగా, ఇంధనంగా వినియోగించడంతో పాటు.. ప్లాస్టిక్‌ను మళ్లీ వినియోగించేలా చూడాలన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోకుండా..

ప్లాస్టిక్ వ్యర్థాలు ఏ ప్రాంతం నుంచి ఎక్కువ మొత్తంలో ఉత్పత్తి అవుతున్నాయి... నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై దృష్టి పెట్టాల్సినవసరం ఉందన్నారు. చెత్తను కాలువలు, రోడ్డుమీద పడేయవద్దన్నది ఎంత వరకు సమంజసమో.. ఆ చెత్తను ఎక్కడ వేయాలో సూచించడం కూడా అంతే ప్రాధనమైనదిగా భావించాలన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. కఠిన నిబంధనల అమలు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా పర్యవేక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యామ్నాయంగా వినియోగించే వారికి రాయతీలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. హైడ్రా అధికారులు, స్వచ్ఛభారత్ ప్రచారకర్త ఎం. సూర్యనారాయణ, స్మరణ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సుభాష్ రెడ్డి, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డా. హిమబిందు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మధులిక చౌదరి తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

# స్వావలంబన మరియు స్వయంసమృద్ధి వైపు బలమైన అడుగు: ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ చైర్మన్ మనోజ్ కుమార్.

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జూన్ 6:"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (%ూవీజు-ఞూ%) పథకం కింద వర్చువల్ విధానం ద్వారా దేశవ్యాప్తంగా 8794 మంది లబ్దిదారులకు ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల శాఖ కమిషన్, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సంయుక్తంగా 8794 మంది లబ్దిదారులకు 300 కోట్ల రూపాయలు మార్జిన్ సొమ్ము సబ్సిడీని పంపిణీ చేశాయి. ఈ చెల్లింపు ఇప్పటికే మంజూరు చేయబడిన 884 కోట్ల రూపాయల రుణం నుంచి చేయబడింది. ముంబయిలోని ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ కేంద్ర కార్యాలయం, ఇర్లా రోడ్, వైల్ పర్లే (పశ్చిమం), ముంబయి వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ వర్చువల్ విధానం ద్వారా ఈ మొత్తాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యమంలో కేంద్ర కార్యాలయానికి చెందిన సీనియర్ అధికారులతో సహా ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల కమిషన్ సీఈఓ శ్రీమతి రూప్ రాశి సైతం పాల్గొన్నారు.పంపిణీ కార్యక్రమం సందర్భంగా, చైర్మన్ శ్రీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ %-% "ప్రధానమంత్రి నరేంద్రమోదీ దార్శనిక నాయకత్వం మరియు మార్గదర్శకత్వం కింద స్వయం-ఉపాధికి %ూవీజు-ఞూ% పథకంతో ఒక బలమైన పునాది ప్రస్తుతం నిర్మించబడింది. ఖాదీ మరియు గ్రామ పరిశ్రమలు అనేవి నేడు కేవలం ఒక ఉత్పత్తి మాత్రమే కావు.. అది ఆత్మనిర్భర్ భారత్ విజన్ యొక్క సారాంశం. ఈ పథకం లక్షల మంది యువతకు కేవలం ఉపాధి అందించడమే కాదు, వ్యాపారం యొక్క శక్తి ద్వారా వారందరినీ కనెక్ట్ కూడా చేసింది."ఈ పంపిణీ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న ఆరు జోన్లన్నీ యాక్టివ్‌గా పాల్గొన్నాయి. దక్షిణ జోన్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలకు మొత్తంగా 2445 ప్రాజెక్టులకు రూ. 80.26 కోట్లు పంపిణీ అయ్యాయి. అలాగే కేంద్ర జోన్‌లో ఉత్తర్‌ప్రదేశ్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ మరియు ఉత్తరాఖండ్‌లకు మొత్తంగా 2366 ప్రాజెక్టులకు రూ.91.13 కోట్ల రూపాయలు పంపిణీ అయ్యాయి. ఇక తూర్పు భారతదేశంలో బీహార్, ఝూర?ండ్, ఒడిశా, పశ్చిమబెంగాల్, అండమాన్ నికోబార్‌బీ అలాగే ఈశాన్య భారతదేశంలో అస్సాం, మణిపూర్, మేఘాలయా, మిజోరాంలకు మొత్తంగా 2167 ప్రాజెక్టులకుగానూ రూ.62.68 కోట్ల రూపాయలు పంపిణీ అయ్యాయి. ఉత్తర ప్రాంతంలో హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ అండ్ కశ్మీర్, లడఖ్, పంజాబ్, రాజస్థాన్‌లకు మొత్తంగా 1320 ప్రాజెక్టులకుగానూ రూ.41.80 కోట్ల రూపాయలు పంపిణీ అయ్యాయి. అలాగే పశ్చిమ ప్రాంతంలో 496 ప్రాజెక్టులకుగానూ గుజరాత్, మహారాష్ట్ర మరియు గోవాలకు రూ.24.12 కోట్ల రూపాయలు పంపిణీ అయ్యాయి. ఈవిధంగా, దేశవ్యాప్తంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో కూడా స్వయం-ఉపాధిని పెంపొందించడానికి ఈ క్యాంపెయిన్ సమర్థవంతం మరియు ప్రభావవంతమైందని నిరూపితమైంది.ప్రారంభమైనప్పటి నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (%ూవీజు-ఞూ%) భారతదేశంలోని గ్రామ మరియు పట్టణ ప్రాంతాల్లో పరిశ్రమలు మరియు స్వావలంబనకు పునాదిగా మారింది. ఇప్పటివరకు ఈ పథకం కింద 10,18,185 సూక్ష్మ పరిశ్రమలు నిర్మితమయ్యాయి, వీటి నిమిత్తం ప్రభుత్వం రూ.73,348.39 కోట్ల రూపాయలు రుణం మంజూరు చేసింది. ప్రతిగా, మార్జిన్ సొమ్ము సబ్సిడీ రూ. 27,166.07 కోట్ల రూపాయలు లబ్దిదారులకు అందించడం జరిగింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 90,04,541 మంది ఈ పథకం కింద ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి పొందారు. దీని ద్వారా ఇది దేశంలోనే అత్యంత ప్రభావవంతమైన స్వయం-ఉపాధి పథకం కింద మారిందని చెప్పొచ్చు.

# నిరు పేదలకు సన్న బియ్యం వరం: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి,భారత శక్తి,ప్రతినిధి, జూన్ 6:పేదలకు సన్న బియ్యం వరం అని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.సంగారెడ్డి పట్టణం లోని శాంతి నగర్ షాపు న%శీ% 28 ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.తుకాన్ని, బియాన్ని, రికార్డులను, స్టాకును,కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారి లిస్టు ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్నబియ్యం పేదలకు వరం అన్నారు.జూన్ 30 వరకు బియ్యం పంపిణీ చేస్తామన్నారు.వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.వేలి ముద్ర లో సాంకేతిక సమస్యలు వస్తె సాంకేతిక నిపుణులు బృందం పరిష్కరిస్తుందన్నారు.3 నెలల కోసం రేషన్ ఇస్తునందున ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ తనికి లో అదనపు కలెక్టర్ మాధురి,సివిల్ సప్లై మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, రెవెన్యూ



అధికారులు పాల్గొన్నారు.

# సరిపడా వర్షపాతము ఉంటేనే రైతులు విత్తనాలు వేయాలి : డి ఏ ఓ సురేష్ కుమార్



ములుగు జిల్లా ప్రతినిధి, జూన్ 6 (భారత శక్తి) : జిల్లాలో సరిపడా వర్షపాతం నమోదైతేనే రైతులు విత్తనాలు వేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొంతమంది రైతులు తొందరపడి వర్షపాతం సరిగా నమోదు కాకముందే విత్తనాలు విత్తుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తొందరపడి రైతులు ఇబ్బందులను ఎదుర్కోవద్దని పేర్కొన్నారు. విత్తనాలు వేశాక తదుపరి వర్ష కురువక అటు విత్తనాలు బుక్కి పోయే అవకాశం ఉందన్నారు. 65 నుంచి 75 ఎం ఎం వర్షపాతం మోదైన తరువాతనే విత్తనాలు విత్తుకోవాల్సిందిగా రైతులకు ఆయన ప్రకటనలో సూచించారు.

# డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య చెడిన స్నేహబంధం

న్యూ డిల్లీ జూన్ 6అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య స్నేహబంధం చెడింది. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు సొంత డబ్బును నీళ్లలా ఖర్చు చేసిన మస్క్ ఇప్పుడు అదే ట్రంప్ వైఖరిని తప్పుబడుతున్నారు. ఇటీవల డోజ్ శాఖ నుంచి వైదొలిగిన మస్క్.. బహిరంగంగానే ట్రంప్‌పై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. అదేసమయంలో మస్క్‌కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్ కూడా ఇస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మస్క్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది.ఆయన సంస్థ టెస్లా షేర్లు భారీగా పతనమయ్యాయి గురువారం నాటి ట్రేడింగ్‌లో టెస్లా షేర్లు ఏకంగా 14శాతం పతనమయ్యాయి. దాదాపు 152 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.13 లక్షల కోట్లన్నమాట.

# వీటిని తింటే కొలెస్ట్రాల్ తగ్గుతుందట..

మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అనేది మన చేతిలోనే ఉందంటారు. ఇది అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నిజానికి మన శరీరంలో కొలెస్ట్రాల్ రెండు రకాలు. అందులో ఒకటి చెడు కొలెస్ట్రాల్ దీనినే ఎల్‌డిఎల్ అంటారు. ఒకటి మంచి కొలెస్ట్రాల్ దీనిన హెచ్‌డిఎల్ అంటారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం, రక్తం నుండి కొలెస్ట్రాల్‌ని గ్రహించి కాలేయానికి తీసుకెళ్ళడానికి మన శరీరానికి మంచి కొలెస్ట్రాల్ అవసరం. కానీ, శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పెరిగితే గుండెజబ్బులు, స్ట్రోక్స్ పెరుగుతాయి. కాబట్టి, మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని అదుపులో ఉంచుకోవాలి.



బాడీలో అనేక కారణాల వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పెరుగుతుంద. నేషనల్ హెల్త్ సర్వీస్ ప్రకారం, కొవ్వు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని తీసుకోవడం, వర్కౌట్ చేయకపోవడం ముఖ్య కారణం.

అధికబరువు అనేది ధూమపానం, ఆల్కహాల్ తీసుకోవడం, ఎక్కువగా షుగర్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల జరుగుతుంది. దీని వల్ల గుండె సమస్యలు కూడా పెరుగుతాయి.

ఉదాహరణకి, మూత్రవిసర్జన మందులు, ఈస్ట్రోజెన్ హార్మోన్ పెంచే మందులు, హెచ్‌ఐవి మందులు, బీటా బ్లాకర్స్, యాంటిసైకోటిక్ మందుల కారణంగా సమస్య పెరుగుతుంది. వీటి సైడ్ ఎఫెక్ట్స్ కారణంగా బాడీలో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది.

మంచి ఆహారం కారణంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కానీ, నేడు ఆ పరిస్థితి లేదు. మార్కెట్లో దొరికే రకరకాల కల్తీ ఫుడ్స్ కారణంగా సమస్యలు పెరుగుతున్నాయి.

దీనికి తోడు ధూమపానం, మద్యపాన అలవాట్లు పెరిగిపోయాయి. వీటితో బరువు పెరగడం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చెబుతోంది.

ప్రాసెస్డ్ తీసుకోవడం, సరైన లైఫ్ స్టైల్ లేకపోవడం వల్ల కొలెస్ట్రాల్ పెరిగి గుండె సమస్యలు పెరుగుతున్నాయి.

అధిక రక్తపోటు, మధుమేహం అన్ని కూడా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతాయి. వీటి కారణంగా బరువు పెరగడం, కిడ్నీ సమస్యలు, థైరాయిడ్ పెరగడం జరుగుతుంది.

అయితే, పైన చెప్పిన కారణాలతో పాటు కొంతమంది చిన్న వయసులోనే గుండె సమస్యలు వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం కుటుంబ చరిత్ర. కుటుంబంలో ఇంతకు ముందు ఎవరికైనా కొలెస్ట్రాల్ సమస్యలు ఉంటే అది వారసత్వం కారణంగా వస్తుంది.

అలాంటప్పుడు మంచి ఆహారం తీసుకోవడం, మందులు, లైఫ్‌స్టైల్ సరిగ్గా ఉంచుకోవడం చేయాలి. అదే విధంగా సమస్యలు రాకముందే ఎప్పటికప్పుడు టెస్టులు చేసుకోవడం, సరైన సలహాలు తీసుకోవడం కూడా ముఖ్యమే.

ఆయుర్వేద డాక్టర్ శరద్ కులకర్ణి మాట్లాడుతూ ఆహారంలో వీలైనంత ఎక్కువగా ఆకుకూరలు తీసుకోవాలి. రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడానికి బచ్చలికూర, పుదీనా వంటి ఆకుకూరలు తీసుకోవాలి.

ముఖ్యంగా ఆకుపచ్చ కూరగాయలో రక్తంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించి, హెల్దీ ఫ్యాట్‌ని బ్యాలెన్స్ చేస్తుంది.

వంటలో వెల్లుల్లి, ఉల్లిపాయలు ఎక్కువగా వేసుకోవాలి. ఇవి కూడా చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.

చేపల్లోని ఒమేగా 3 పోషకాలు పుష్కలంగా ఉండడమే ఇందుకు కారణం. కాబట్టి, వీటిని మితంగా తీసుకుంటే చెడు కొలెస్ట్రాల్ తగ్గి శరీరంలో కొవ్వు కూడా అదుపులో ఉంటుందని డా.శరద్ కులకర్ణి చెబుతున్నారు.

# పాలల్లో ఈ పొడి కలిపి తాగితే షుగర్ ఉన్నవారికి మంచిదట..

ఎముకలు బలంగా మారాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. కానీ, కొన్ని కారణాల వల్ల ఎముకల్లో నొప్పి, బలహీనత ఉంటుంది. దీంతో ఎముకలు విరిగిపోయే ప్రమాదం కూడా ఉంది. శరీరంలోని ప్రతి భాగానికి కూడా ఎముకలు చాలా ముఖ్యమైనవి. ముఖ్యంగా, వెన్నెముక ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ ఎముక శరీరానికి బ్యాలెన్సింగ్‌ని ఇస్తుంది.

పిల్లలు, వృద్ధులకి ఎముకల బలాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. మీరు మీ వెన్నెముక, ఇతర ఎముకల్ని బలంగా చేయడానికి పాలతో పాటు అవిసె గింజలను తీసుకోవాలి.

ఎముకల బలానికి అవిసె గింజలు చాలా మేలు చేస్తాయి. అవిసె గింజలు కొవ్వుని కరిగించడానికి మంచివి. అయితే, వీటిని తీసుకోవడం ఎముకలు కూడా బలంగా మారతాయని మీలో ఎంతమందికి తెలుసు.

అవిసె గింజలను పాలతో కలిపి తీసుకుంటే ఎముకలకి చాలా మంచిది. ఇది ఎముకలకి అవసరమైన బలాన్ని, పోషణని అందిస్తుంది.

పబ్‌మెడ్ సెంట్రల్‌లో పబ్లిష్ అయిన పరిశోధన ప్రకారం, అవిసె గింజలు తీసుకుంటే ఎముకల పెరుగుదలకి తోడ్పడతాయి. పెద్దలు వారి బలాన్ని కాపాడుకోవడానికి సాయపడతాయి. అవిసెలని లడ్డూల్లా చేసి తినొచ్చు.

అవిసె గింజలను పాలతో కలిపి తీసుకుంటే ఎముకలకి చాలా మంచిది. ఇది ఎముకలకి అవసరమైన బలాన్ని, పోషణని అందిస్తుంది.

పబ్‌మెడ్ సెంట్రల్‌లో పబ్లిష్ అయిన పరిశోధన ప్రకారం, అవిసె గింజలు తీసుకుంటే ఎముకల పెరుగుదలకి తోడ్పడతాయి. పెద్దలు వారి బలాన్ని కాపాడుకోవడానికి సాయపడతాయి. అవిసెలని లడ్డూల్లా చేసి తినొచ్చు.

పాలు, అవిసె గింజల్లో చాలా



పోషకాలు ఉంటాయి. రెండు ఆహారాల్లోనూ కాల్షియం, ప్రోటీన్స్, కార్బోహైడ్రేట్స్, చక్కెర, కొవ్వుకి మూలాలు. ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల ఫైబర్, కాపర్, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, విటమిన్ బి12, విటమిన్ డి మొదలైనవి అందుతాయి.

బలమైన ఎముకలకి కాల్షియం అవసరం. ఎముకల బలం అనేది కాల్షియంపై ఆధారపడి ఉంటుంది. కానీ, ఈ ప్రోటీన్‌తో పాటు మెగ్నీషియం, ఫాస్పరస్, విటమిన్ డి, జింక్ మొదలైనవి కూడా అవసరం.

పాలు కాల్షియానికి అద్భుతమైన మూలం. కాబట్టి, పాలు తీసుకుంటే ఎముకలు బలంగా అవుతాయి. పాలలో ఉండే కాల్షియం శరీరానికి సులువుగా ఉపయోగపడి ఎముకలు దృఢంగా తయారవుతాయి.


అవిసె గింజల పొడిని పాలలో కలిపి తాగడం వల్ల మధుమేహ రోగులకి మేలు చేస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సాయపడుతుంది.

అవిసెలను పాలలో కలిపి తీసుకుంటే పేగులకి చాలా మంచిది. అవిసెల్లోని పీచు పదార్థం ఆహారాన్ని జీర్ణం చేసేందుకు సాయపడుతుంది.

పీచుపదార్థాన్ని తీసుకోవడం ద్వారా, ఆహారాన్ని జీర్ణం చేయడానికి ప్రేగులు కష్టపడాల్సి అవసరం లేదు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణవ్యవస్థకి సంబంధించిన సమస్యలు కూడా దూరమవుతాయి.

# ఒంట్లోని వేడి తగ్గుతుందట..

ఎండలు దంచికొడుతున్నాయి. విపరీతమైన చెమట దాహాన్ని పెంచుతుంది. అలసటగా కూడా ఉంటుంది. వేసవిలో ఇమ్యూనిటీ తగ్గుతుంది. కడుపులో సమస్యలు వస్తాయి. పేగు సమస్యలు ఇందులో ఒకటి. ఉదర సంబంధ సమస్యలతో బాధపడేవారు మొటిమలు, అతిసారం, యూటీఐ, తలనొప్పి వంటి సమస్యలతో బాధపడతారు. అలా కాకుండా ఉండేందుకు కొన్ని ఫుడ్ చేంజెస్ చేయాలి. అందులో ఆయుర్వేద డాక్టర్ అల్కా విజయన్ వేసవిలో పేగు ఆరోగ్యాన్ని కాపాడేందుకు బెస్ట్ డ్రింక్స్‌ని సజెస్ట్ చేస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.



అరటి గుజ్జు రసం గురించి చాలా మందికి తెలియదు. అరటిపండు గుజ్జులో అనేక ఎసెన్షియల్ పోషకాలు ఉంటాయి. దీనిని ఎండాకాలంలో తీసుకోవాలి. శరీరంలో మంటతో బాధపడేవారు ఈ రసాన్ని రోజూ డైట్‌లో చేర్చుకోవడం మంచిది. షుగర్ ఉన్నవారికి మరీ మంచిది.

ఇక వేసవిలో వేడి కారణంగా పిత్త దోషం పెరుగుతుంది. దీంతో చాలా మంది ఇబ్బందులు పడతారు. కాబట్టి రాత్రి పడుకునే ముందు గుల్కండ్ పాలు తీసుకోవడం వల్ల బాడీ కూల్ అవుతుంది. మంచి నిద్ర కూడా మీ సొంతమవుతుంది.

ఎండాకాలంలో చెరకు రసం ఎక్కువగా ఉంటుంది. చెరకు రసం కూడా బాడీని కూల్ చేస్తుంది. దీనిని తాగడం వల్ల ఇన్‌స్టంట్ ఎనర్జీ అందుతుంది.

ఎండాకాలంలో రాత్రుళ్ళు నీరు తీసుకోం కాబట్టి డీహైడ్రేషన్‌గా అనిపిస్తుంటుంది చాలా మందికి. అలాంటి వారు నిమ్మరసం తాగాలి. దీనిని తాగడం వల్ల మంచి బెనిఫిట్స్ అందుతాయి. అందుకోసం 1 టీ స్పూన్ చియా సీడ్స్‌ని నిమ్మరసంలో నానబెట్టి తాగాలి. దీని వల్ల ఎలక్ట్రోలైట్ల బ్యాలెన్స్ బావుంటుంది.

చాలా మంది ఇళ్ళలో మజ్జిగ తీసుకుంటారు. ముఖ్యంగా ఎండాకాలంలో మజ్జిగ తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తీసుకోవడం వల్ల బాడీకి అవసరమైన పోషకాలన్నీ అందుతాయి. శరీర ఉష్ణోగ్రత తగ్గుతుంది. అందుకోసం మీ భోజనంతో పాటు ఓ గ్లాసు మజ్జిగ కూడా తీసుకోవాలి. అంతేకాదు, దీనిని తీసుకుంటే బరువు కూడా తగ్గుతారు.

# ఉల్లిపాయ ఎక్కువగా తింటే ఆ ప్రాంతంలో దుర్వాసన వస్తుందా..



కొందరు స్త్రీలకి వెజినా నుంచి దుర్వాసన వస్తుంటుంది. ఇది కొన్నిసార్లు భరించలేనిదిగా కూడా ఉంటుంది. దానికి ఉల్లిపాయతో చెక్ పెట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. కొన్ని అధ్యయనాల ప్రకారం ప్రతి స్త్రీ జననేంద్రియ వాసన భిన్నంగా ఉంటుంది. కొంతమందికి అలాంటి సమస్య ఉండదు. అయితే, తీసుకునే ఆహారం, పాటించే పరిశుభ్రత కారణంగా చెడు వాసన వస్తుంటుంది. అయితే, సమస్యల్ని కనుక్కోవడం వల్ల ఈ చెడు వాసనని దూరం చేసేందుకు కొన్ని టిప్స్ పాటించొచ్చు. అవేంటో తెలుసుకోండి.

స్త్రీ జననేంద్రియ వాసన అనేది మంచి ఆహారం తీసుకోవడం వల్ల దూరం చేసుకోవచ్చు. కొన్ని ఫుడ్స్ తీసుకున్నప్పుడు నోటి దుర్వాసనే కాదు.. అది జననాంగాలపై కూడా పడుతుంది.

స్త్రీలలో మార్పులు, హార్మోన్ల ఉత్పత్తి, రుతుక్రమం, గర్భనిరోధకం, ఆహారాల కారణంగా వెజినా ప్రాంతంలో వాసన వస్తుంటుంది. జనేంద్రియాలను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు, %జూన% స్థాయి సరిగ్గా ఉండేందుకు ఆహారం కూడా ముఖ్యమే.



మీ ఆహారంలో మార్పులు చేయడం వల్ల జననేంద్రియ మైక్రోఫ్లోరాను మార్చగలవు. అందులో ఉల్లిపాయ కూడా ఒకటి.

జననేంద్రియ ప్రాంతం ఎప్పుడు కూడా వాసన రాదు. మీరు తినే ఆహారం శరీరమంతటికి జీవక్రియ అయిన తర్వాత మాత్రమే దాని వాసన జననేంద్రియాల వరకూ వెళ్తుది. బలమైన వాసన వచ్చే ఈ ఫుడ్స్‌ని తీసుకోకుండా ఉండడం వల్ల దుర్వాసన తగ్గుతుంది. అదే విధంగా, ఉల్లిపాయలు, వెల్లుల్లి తిన్నా ఎక్కువగా నీరు తాగడం మంచిది.

దీంతోపాటు పండ్లు, కూరగాయలు, హోల్ గ్రెయిన్స్, లీన్ ప్రోటీన్స్ ఎక్కువగా ఉన్న బ్యాలెన్స్‌డ్ ఫుడ్ తీసుకోవడం వల్ల దుర్వాసనని దూరం చేసుకోవచ్చు.

ఉల్లిపాయలు, వెల్లుల్లి వంటి కొన్ని ఆహారాలు జననాంగాల ఆరోగ్యంపై కొంత ప్రభావం చూపుతాయి. మీరు ఉల్లిపాయను ఎక్కువగా తింటే, మీ జననాంగాలు ఉల్లిపాయ వాసనతో పాటు, మూత్రం కూడా ఆ వాసన వస్తుంది.

జననేంద్రియాలు ఎక్కువ రోజులు ఉల్లిపాయ లాంటి వాసన వస్తే, అది వాగినోసిస్ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ సంకేతం కావొచ్చు. ఇది జననేంద్రియ బ్యాక్టీరియా సంక్రమణగా అభివృద్ధి చెందుతుంది.

# ఆహారం విషయంలో ఈ 7 రూల్స్ ఫాలో అయితే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది..!

మన శరీరంలోని ముఖ్యమైన భాగం గుండె. బిజీబిజీ లైఫ్‌స్టైల్, ఉరుకుల పరుగుల జీవితం కారణంగా గుండె సమస్యలు ఎక్కువవుతున్నాయి. గుండె సమస్యల కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గుండె చాలా సున్నితమైన అవయవం. దీన్ని ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి.. లేదంటే ప్రాణానికే ప్రమాదం. మన గుండె ఆరోగ్యాన్ని రక్షించడంలో మనం తీసుకునే ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, ఆహారం విషయంలో తీసుకోవలసిన 7 జాగ్రత్తలు ఏమిటో ఈ స్టోరీలో చూసేయండి.

మీరు ఎలాంటి ఆహారం తింటున్నారు, ఎంత తింటున్నారు అనేది చాలా ముఖ్యం. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. పోషకాహారం తీసుకోవడంతో పాటు పోర్షన్ కంట్రోల్‌లో ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

పండ్లు, కూరగాయలలో విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. వీటిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి, డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పండ్లు, కూరగాయల వంటి ప్లాంట్ బేస్డ్ డైట్ మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. స్నాక్స్ కోసం జంక్ ఫుడ్, ఫ్రైడ్ ఫుడ్‌కు బదులుగా పండ్లు తీసుకోండి.

తృణధాన్యాలలో ఫైబర్, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. వీటిలో ఉండే ఫైబర్ శరీరంలోని కొవ్వును గ్రహిస్తుంది. దీనివల్ల రక్తంలో కొవ్వు స్థాయి తగ్గి, గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫైబర్ కడుపును నిండుగా ఉంచుతుంది, ఇది అతిగా తినకుండా నిరోధిస్తుంది. దీంతో బరువు కంట్రోల్‌లో ఉంటుంది. మీ డైట్‌లో బ్రౌన్ రైస్, బ్రౌన్ బ్రెడ్, ఓట్స్, క్వినోవా, బార్లీ వంటి ఆహార పదార్థాలను తీసుకోండి.

సంతృప్త కొవ్వులు, ట్రాన్స్ ఫ్యాట్స్ గుండె సమస్యలను ముప్పును పెంచుతాయి. మీ డైట్‌లో వీటిని తీసుకోవడం తగ్గిస్తే.. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి, కొరోనరీ ఆర్టరీ వ్యాధి ముప్పు కూడా తగ్గుతుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగితే.. ధమనులలో ఫలకాలు ఏర్పడతాయి. దీన్నే అథెరోస్క్లెరోసిస్ అని పిలుస్తారు. ఇది గుండె పోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Published & Printed at Sri Muktheswara Publications, D.No. 4-2-252, Subhash Nagar, Hanmakonda, Warangal – 506001, Telangana. Fax: 040-24054446 ,Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, APTEL/2013/50560,Editor: Kesaram Penta Reddy